# సమర్థ సద్గురు

## ఆధ్యాత్మిక మాసపత్రిక

శ్రీకాళీగార్డెన్స్ ఆశ్రమం - 522508, గుంటూరు జిల్లా
ఫోన్ (0863) 2293645, 2293862, 2293206.
web : www.mathaji-babuji.org samardhasadguru@rediffmail.com

సంపాదక వర్గము
మిస్. పి. ఇందిరాదేవి
డా॥ యమ్. స్వర్ణముఖి
సి.వి. రమణ బాబు
పి.యస్.ఆర్.కె. ప్రసాద్
కె. మురళీ మోహన వర్మ

సంపుటి 39 సంచిక 3
పేజీలు 44
నవంబర్ 2019

5సం॥ల చందా రూ. 250
2సం॥ల చందా రూ. 120
సంవత్సర చందా రూ. 60
విడిప్రతి వెల...... రూ. 5

బ్యాంక్ డ్రాఫ్టు Y.S.C.K.P.M చారిటబుల్ ట్రస్ట్ , A/C సమర్థ సద్గురు ,పేరుతో డ్రా చేయండి.
M.O, బ్యాంక్ డ్రాఫ్టు పంపవలసిన చిరునామా
మేనేజరు
సమర్థ సద్గురు మాగజైన్
శ్రీకాళీగార్డెన్స్ - 522508, నంబూరు
గుంటూరు జిల్లా

Printed and published by C.V. Ramana Babu on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh and Published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, Editor PALURI SIVA RAMA KALI PRASAD

**ఈ సంచికలో** ............................ ....... **పేజీ**

శ్రీకృష్ణ కర్ణామృతము ..............................................4
శ్రీబాబూజీ ఉవాచ.............................................. 5
అమ్మమాట.............................................. 7
భజ గోవిందమ్ ............................. ..................9
ఉన్నతమైన హృదయం ..................................11
రామాయణంలో స్త్రీ పాత్రలు ........................12
సత్సంగామృతం 1 ......................................15
మాతృశ్రీ వీరరాఘవమ్మ ప్రసాదగారికి నివాళి ...................16
శ్రీనారాయణప్రసాద్ గారికి నివాళి......18
జ్ఞానాగ్ని .................. ................... ............ ..........21
శ్రీ కృష్ణం వందే జగద్గురుమ్ ....................25
సప్తసప్తాహాల సత్సంగ సమావేశాలు - విజ్ఞప్తి 28
గుర్వష్టకమ్ ..............................................29
పట్టుదల - భగవంతుని సహకారం.......32
గురువు ..................... .......................... ..........33
శ్రీకాళీగార్డెన్స్ కార్యక్రమాలు..............................34
నిజమైన వైష్ణవుడు ..........................................35
కైవల్యోపనిషత్ ... ..............................................37
సమర్థ సద్గురునాధుని దివ్యచరిత్ర.....39
విష్ణు కథలు ....... ....................... ..................41

# శ్రీ కృష్ణ కర్ణామృతము - సుశీలా ప్రసాద

**ద్వితీయాశ్వాసము - 25 వ శ్లో॥**

**రాధా పునాతు జగదచ్యుత దత్త చిత్తా**
**మన్థాన మూలకలయతీ దధిరిక్త పాత్రే**
**తస్యాః స్తన స్తబక చఞ్చల లోలదృష్టి**
**ర్దేవోఽపి దోహన ధియా వృషభం నిరున్ధన్ ॥**

**తాత్పర్యము -**



రాధా కృష్ణులు పారవశ్య స్థితిలో వుండి తాము ఏమిచేస్తున్నారో తెలియని విధంగా ప్రవర్తిస్తున్నారు. రాధ కృష్ణుని యందే మనస్సు కలదై తదేకాయత్త చిత్తముతో వేరేమియు ఎరుగక పెరుగులేని వట్టి బానలో కవ్వము త్రిప్పుచున్నది. ఆమె రూపము నందే దృష్టి కలిగిన కృష్ణుడు పరధ్యానముతో పాలు తీయుటకు ఆవు బదులుగా ఎద్దును రాటకు కట్టుచున్నాడు. ఇట్టి లోకాతీత స్థితిలో వున్న వారిద్దరూ జగములను కాపాడెదరు గాక!

1. భగవంతుడి సహకారం ఎవరికి లభిస్తుంది?
2. తామరాకు మీది నీటి బొట్టు ఏమి సూచిస్తుంది?
3. నీవు చూచునదెల్ల నీవే ఎలా అవుతోంది?
4. ఎనిమిది నెలలు ఉద్యోగానికి వెళ్లకపోయినా వారి సహోద్యోగులు కనీసం గుర్తించలేనంతగా గురుకటాక్షాన్ని పొందినది ఎవరు?
5. నలుపులో వున్న తెలుపును బయటకు తీయడం ఎలా?
6. అవతార పురుషులకు గురువు అవసరం ఏమిటి?
7. నిజమైన పూజ ఎలా చేయాలో చూపించిన పిల్లలెవరు?
8. మానవుడు పరమాత్మ అనుభూతిని ఎందుకు పొందలేక పోతున్నాడు?

*సమాధానాలు లోపలి పేజీలలో ........................*

# శ్రీబాబూజీ ఉవాచ

- కీ.శే. పరాశర ప్రసాద్

5-3-1980

ఈరోజు రాత్రి 9 గం॥కు శ్రీ బాబూజీ భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ బాబూజీ దర్శనం యిచ్చేలోపు, మేము మహాత్ములను గురించి మాట్లాడుకున్నాము. మేము ఇలా మాట్లాడుకుంటున్నట్లు శ్రీ బాబూజీ అడుగుతారేమో అని అనుకున్నాము. మళ్ళీ మాలో మేము సమాధానపరచుకొని ఎవరు ఎప్పుడు ఏం చేస్తున్నారో చూడటమేనా ఏమిటి? శ్రీ బాబూజీకి ఇంకేమీ పనిలేదా ఏమిటి? ఆయన ఎప్పుడూ భగవద్ధ్యానములో వుంటారు అని అనుకుంటున్నాము. శ్రీ బాబూజీ దర్శనం ఇచ్చారు.



శ్రీ బాబూజీ వస్తూనే "మహాత్ములంటే ఎవరు? వారికి దివ్యదృష్టి ఉంటుందా? వారి చెవులు చాలా చిన్నవేమో? ఏం వెంకటరత్నం?" అని ప్రశ్నించారు. శ్రీబాబు మళ్ళీ మాట్లాడుతూ "సాధారణ వ్యక్తులు అతి సూక్ష్మమైన వస్తువులను చూడాలంటే సూక్ష్మదర్శిని ద్వారానే సాధ్యపడుతుంది. కాని మహాత్ములు సూక్ష్మాతి సూక్ష్మమైన వాటిని కూడా అన్నివేళలా దర్శించగలుగుతారు. వారికి తెలియనిది వుండదు. అదే దివ్యదృష్టి. మహాత్ముల నేత్రాలు జ్ఞానదృష్టిని కలిగిఉంటాయి. వారు సర్వత్రా ఆత్మనే సందర్శిస్తారు. అది అందరికి సాధ్యపడుతుందా? మహాత్ముల శక్తి ఇలా ఉంటుందని ఎవరైనా తెలుసుకొన గలుగుతారా? వారిని మామూలు వ్యక్తులుగా భావించినట్లయితే కల్పాంతం వరకు కూడా గురుతత్త్వాన్ని తెలుసుకోలేరు.

కాని సాధారణమైన వ్యక్తులకు జ్ఞానదృష్టి కలుగకుండా అజ్ఞానపు తెర అడ్డుపడుతుంది. అయితే మహాత్ములంటే ఎవరు? ఆత్మస్వరూపులు, జ్ఞాన స్వరూపులు, పరమహంస స్వరూపులు. వారికీ, పరమాత్మకీ

భేదంలేదు. వారే సత్యగురువులు. వారు శారీరకంగా నిత్యకృత్యములు నిర్వహిస్తూ ఉన్నప్పటికి, వారు సహజ సమాధిలో ఆత్మానందాన్ని పొందుతూ ఉంటారు. వారి గొప్పతనం తెలుసుకొనటం సాధ్యంకాదు. తెలుసుకొనగోరటం అవివేకం.

ఉదాహరణకు అణుబాంబు, హైడ్రోజన్ బాంబులను గురించి, అవి కనుగొన్న వ్యక్తులకు తప్ప ఇతరులకు తెలుస్తుందా! గురుదేవుల ఆశ్రయం లభించటం వారి కృపకి పాత్రులవటం ఎన్నో జన్మజన్మల సంస్కారం రాశీభూతమై కలుగుతుంది.

పాపం చూడండి. మా పాండు తండ్రి ఇంట్లోనే ఉండేవాడిని. నన్ను అత్యంత ప్రేమగా చూసేవారు. నేను ఎప్పుడైనా ఒకరోజు ఎక్కడికన్నా వెళ్లినా వెంటనే అక్కడకు వచ్చి బాబూ! ఇక్కడ ఉన్నారా? మన యింటికి వెళదాం రండి, అని వెంట ఉండి నన్ను తీసుకెళ్ళేవాడు.

అంతేకాక అనేకసార్లు ఎవరో మహాత్ములు వచ్చారు. వారివద్ద ఉపదేశం పొందమన్నారా? అని కూడా అడిగిన సందర్భాలు ఉన్నాయి. నన్ను ఆయన ఒక యోగిగా, ఒక భక్తునిగా లేక మహాత్మునిగా చూడగలిగినా, నా స్థితిని గ్రహించే సంస్కారం లేకపోయింది. నా స్థితిని గ్రహించేసరికి సమయం మించిపోయింది.

చూశారా! మహాత్ముల సాన్నిధ్యంలో ఉన్నవాడికి కూడ పూర్వజన్మ సంస్కారం ఎలా అడ్డం వస్తుందో, అయితే మహాత్ముల సహచర్యం ఊరకపోదు. అది ఉత్తమగతిని పొందింపజేస్తుంది.

కొంతమంది సంస్కారవంతులు పుట్టినప్పటినుండి ఆధ్యాత్మిక చింతన కలిగి చివరకు తరిస్తారు. మరికొంతమంది జన్మాంతం వరకు చేసుకున్న పుణ్యఫలితంగా ఉత్తమజన్మ కలిగి ధనధాన్యాదులతో తులతూగుతారు. వారు కూడా ఆధ్యాత్మిక చింతన కలిగిఉండి మరుజన్మలో తరిస్తారు. పుట్టుకతోనే దైవచింతన కలిగినవారిలో ప్రహ్లాదుడు, ధృవుడు మొదలైన వారిని చెప్పుకోవచ్చు. బుద్ధుడు 18వ యేటనే సామ్రాజ్యాన్ని పరిత్యజించాడు. సత్యమైన జీవితాన్ని గడిపాడు. ప్రపంచమంతటా అందరి హృదయాల్లో ఆఖరికి హంతకుల హృదయాల్లో కూడా బుద్ధుడికి ఒక పవిత్రస్థానం ఉంది. గురుశక్తి, లేక మహాత్ముల శక్తిని ఎవరూ అంచనా వేయలేరు. దీనికి ఒక దృష్టాంతాన్ని చెప్తాను.

-సశేషం

# అమ్మమాట

- జపమాల ప్రసాద

## భావన మారితే భవమనేది లేదు

మనం ఇప్పుడే అమ్మ నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఆనందంగా ఉత్సాహంగా పూర్తి చేసుకున్నామని అనుకుంటూ వుంటేనే, అప్పుడే శ్రీ గురుదేవుల పుణ్యారాధన మహోత్సవాలు రానే వచ్చేశాయి.

మనం ఏది దాచుకోగలమో ఆలోచించండి. మనకి సత్సంగంలో దొరికే ఆణిముత్యాలు మాత్రమే మన వెంట వస్తాయి. శ్రీగురుదేవులు మనకి ఎన్నెన్నో మంచి విషయాలు వినిపిస్తున్నారు. మనం ధ్యానానికి కూర్చుంటే మనం శ్రవణం చేసిన సద్విషయాలు జ్ఞాపకం వస్తున్నాయి. గాలిలేని దీపం ఏవిధంగా నిశ్చలంగా వుంటుందో, అదే విధంగా మనం చేసిన బోధా శ్రవణం, విషయాదుల గాలి నుండి మనకి రక్షణ కవచమై మన మనస్సు లోని అంతర్జ్యోతిని నిశ్చలంగా వుండేటట్లు కాపాడుతుంది. కనుక నీ మనస్సుతో నీవే సత్సంగం చేసుకోవాలి. ఇదే విచారణ అంటే. ఈ విచారణ అనే చిమ్నీ మనలోని జ్యోతిని విషయాదుల నుండి రక్షిస్తుంది.



పూజకని మనం పూలు, పండ్లు తెచ్చుకుని, మంచివాటిని మాత్రమే వుంచుకుని, చెడిపోయినవాటిని ఏరిపారేస్తాము. అదే విధంగా నీ అంతఃకరణ నుండి నీచభావాలు, విషయ వాసనలు, కామక్రోధాది గుణాలను ఏరి పారేయాలి. అప్పుడే అంతఃకరణ శుద్ధి అవుతుంది. అట్టి నిర్మలమైన అంతఃకరణ కలిగివున్న నాడు మనకి మన స్వస్వరూపం గోచరిస్తుంది. అందుకనే మనం మహాత్ములకు నమస్కరించినప్పుడు వారు 'నిర్మలాంతఃకరణ సిద్ధి రస్తు!' అని ఆశీర్వదిస్తారు.

దృఢమైన పట్టుదలే వైరాగ్యం. వైరాగ్యమనేది ఎవరో చెబితే వచ్చేది కాదు. అది తనంత తానుగా తెచ్చుకునేది. ఎవరికి వారే సంపాదించుకోవాలి. మహాత్ములకి, సత్యగురువులకి ఆశ్రమాలు అక్కర్లేదు. కాని వారు

మనకోసం ప్రసాదించారు. మనకు సాధనకి చక్కటి సానుకూలమైన వాతావరణాన్ని కల్పించారు. ఇహానికీ పరానికీ కూడా మనకు ఏ లోటూ లేకుండా చేశారు. ఇక్కడ భగవన్నామం, భగవత్తత్త్వం మారుమ్రోగుతుంది. గంగానది దగ్గరకు ఎవరు ఎంత పాత్ర తీసుకెళితే, అన్ని నీళ్ళు తెచ్చుకోవచ్చు. లేదూ, నేను గంగలోనే హాయిగా మునిగి స్నానం చేస్తాను అని అనుకుంటే, అలాగే చేయవచ్చు. గంగ ఎవరినీ కాదనదు. పువ్వులూ, జ్యోతులూ వేసినా స్వీకరిస్తుంది; మృత కళేబరాలు వేసినా స్వీకరిస్తుంది. అదే విధంగా గురుబోధామృతమనే అమృతఝరి ఇక్కడ ప్రవహిస్తోంది. ఎవరి పాత్ర ఎంతో అంత స్వీకరించవచ్చు. ఆ అమృత ధారలో నిరంతరం మునిగే వుంటానన్నా ఇంకా సంతోషం.

ఈ విన్న గురుబోధ నీ భావాన్ని మార్చివేస్తుంది. భావన మారితే ఇక భవమనేది వుండదు. లోక దృష్టిపోయి లోకేశ్వరుడి మీద దృష్టి నిలిచి పోతుంది. ఇక అంతకంటే కావలసినదేమున్నది?

కనుక అటువంటి దివ్య సన్నిధి, బోధ, ప్రసాదం పుష్కలంగా లభిస్తున్నాయి మనకి. దానిని సద్వినియోగం చేసుకోండి. గురుకృపని పొందండి. అటువంటి అఖండ భక్తి, జ్ఞాన, వైరాగ్యములని ప్రసాదించి, గురుపాదుకలు సర్వదా కాపాడుగాక! సుఖీభవ! సుఖీభవ!!

*భగవంతుని సగుణంగా (సాకారముగా)గాని, నిర్గుణంగా (నిరాకారునిగా) గాని ఆరాధించవచ్చు. దీపం నుండి దీపకాంతిని విడదీయలేనట్లు సగుణ- నిర్గుణములకు భేదమేలేదు.*

*భగవంతుడు మధుర స్వరూపుడు. పంచదార చిలుకను ఎటునుండి కొరికినా తీపియే. అట్లే భగవానుని పాదములు, అధరము, హృదయము, నయనము అన్నీ మధురమే. అసలు తానే మధుర స్వరూపుడు.*

- శ్రీ కాళీబాబు

(గత సంచిక తరువాయి) - రమణ ప్రసాద్

# భజ  గోవిన్దమ్

**4. నళినీ దళగత జలమతి తరళం**
**తద్వజ్జీవిత మతిశయ చపలమ్ ।**
**విద్ధి వ్యాధ్యభిమాన గ్రస్తం**
**లోకం శోక హతం చ సమస్తమ్ ॥**

2, 3 శ్లోకాలలో కామినీ కాంచనాలపైన వివేక దృష్టి కలిగి వుండాలని చెప్పారు శ్రీ శంకరులు. అవి కొండ రాళ్ళవలె దారిలో నిలిచి నౌకను పిండి చేయగలవు.

ఈ శ్లోకంలో జీవితం ఎంత క్షణ భంగురమో తెలుపుతున్నారు. తామరాకు మీద పడ్డ నీటిబొట్టు అత్యంత చపలంగా ఉంటుంది. అలాగే జీవితం కూడా క్షణభంగురమే. వ్యాధి, దురభిమానాలతో కూడుకొని అనేక బాధలకు గురి చేస్తుంది.



జీవితం క్షణ భంగురమని తెలుసుకొన్న తరువాత కాలం వ్యర్థం చేయకుండా సాధన మొదలుపెట్టాలి. మొదటి పాదంలో బుద్ధుడు జీవితం బుద్బుదం అని చెబుతాడు. సర్వం దుఃఖం దుఖఃం!, సర్వం క్షణికం క్షణికం ! నీటిబొట్టు తామరాకు చివర నుంచి జారటం అనే దానిలో వేదాంత రహస్యం ఇమిడి ఉంది. తామరాకు నీటిలో పెరుగుతుంది. చివరకు నీటిలో నశిస్తుంది. తామరపువ్వు నీటి యొక్క ప్రతి రూపమే. క్రింద ఉన్న బీజం ద్వారా మొక్క వచ్చింది. అదే విధంగా బ్రహ్మ సర్వ వ్యాపకం. తామర పువ్వు వలె సూక్ష్మ శరీరంగా వ్యవహరిస్తుంది.

నీరు సర్వ వ్యాపకమైన బ్రహ్మ. నీటిబొట్టు జీవుడు. తామర పువ్వు ప్రపంచం. పువ్వు నీటిలో పుట్టింది. ఏ రీతిగా నీటిబొట్టు నీటికంటె భిన్నం కాదో, ఆ విధంగా జీవుడు సర్వ వ్యాపకమైన బ్రహ్మ కంటె వేరు కాదు అని శ్రీ శంకరాచార్యలవారు వివరిస్తున్నారు.

అనంత చైతన్యంలో ఉంటూ, లోపల బయట జీవుడిగా, ఆత్మగా వ్యవహరిస్తూ, బుద్ధి కమలం ద్వారా తెలియబడుతూ ఉంటుంది. నీటిబొట్టు మరల నీటిలో పడటం "తత్త్వమసి" (అదే నీవు) అనే మహా వాక్యార్థాన్ని సూచిస్తుంది.

-సశేషం

*గంగవంటి తీర్థం, తల్లివంటి గురువు,*
*విష్ణువుంటి దైవం, నిరాహారంవంటి తపం,*
*కీర్తివంటి ధనం, జ్ఞానంవంటి లాభం,*
*ధర్మంవంటి తండ్రి, వివేకంవంటి బంధువు,*
*ఏకాదశివంటి వ్రతం లేవని*
*భవిష్యస్కంద పురాణం చెబుతోంది.*

## పెదనింద్రకొలను శాఖలో కార్యక్రమాలు

**నవంబర్ 2019**

12 మంగళ - కార్తీక పౌర్ణమి - (గురుపౌర్ణమి) - శ్రీసద్గురుపాదపూజ

21 గురు - శ్రీగురుదశమి. శ్రీబాబూజీ ఆరాధన. శ్రీసద్గురుపాదపూజ.

**డిసెంబర్ 2019**

11 బుధ - మార్గశిర పౌర్ణమి, దత్తజయంతి - శ్రీ సద్గురుపాదపూజ.

16 సోమ - శ్రీధనుర్మాస వ్రత ప్రారంభం.

21 శని - శ్రీ గురుదశమి - శ్రీసద్గురుపాదపూజ.

26 గురు - అమావాస్య. సూర్యగ్రహణం (ఉ॥ 8-12ని॥ నుండి 11-22ని॥ వరకు)

# ఉన్నతమైన హృదయం

ఒకసారి శ్రీరామానుజులవారు తమ శిష్యులతో కలసి, శ్రీరంగంలో దారి వెంబడి నడుచుకుంటూ వెడుతున్నారు. ఆదే దారిలో కొంతమంది బాలురు తమ ముందు ఒక చిన్న దైవ విగ్రహం వుంచుకుని, ఆలయంలో మాదిరి అర్చన చేసే ఆట ఆడుతున్నారు. వారు కేవలం తాము దైవ సాన్నిధ్యంలో వున్నామనే పవిత్ర భావనతో ఆడుతున్నారు.

అప్పుడు రామానుజుల శిష్యులలో ఒకడు ముందుకు వచ్చి, 'స్వామివారికి దారి వదలండి, ఇలా అడ్డంగా ఇక్కడ ఆటలేమిటి?' అని కేకలు వేశాడు. ఆ చిన్నారి సమాధానం చెబుతూ 'మీకు మీ ఆచార్యుడు గొప్పకావచ్చు, మాకు ఇక్కడ మేము అర్చించే దైవమే గొప్ప' అన్నాడు.

ఆ బాలకుని సమాధానం శ్రీరామానుజాచార్యులవారి హృదయాన్ని కదిలించివేసింది. పూజ పరిసమాప్తి వరకూ ఆయన అక్కడే నిలబడి వుండి, అనంతరం ఆ పసిపిల్లల దగ్గర తీర్థ ప్రసాదాలు తీసుకుని మరీ ముందుకు కదిలారు.

## సమర్థ సద్గురు మాస పత్రిక సభ్యులకు విజ్ఞప్తి

ఈ క్రింద తెలిపిన సభ్యుల మాస పత్రిక చందా నవంబర్, డిసెంబర్ 2019 మాసాలలో ముగుస్తుంది. పత్రిక నిలిపివేసే ముందుగా మీ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోనండి.

***నవంబర్ 2019 :*** AS 4887, 6765, 6790, 6971, 7367, 7450, 7609, 7921, 7927 - 7931, 7947 - 7950, 7952.

***డిసెంబర్ 2019 :*** AS 2424, 2994, 6373, 6985, 7196, 7197, 7485, 7619 - 7624, 7625, 7725, 7727, 7728, 7730, 7731, 7745, 7960, 7961.

# రామాయణంలో స్త్రీ పాత్రలు

(గత సంచిక తరువాయి) - సుషుమ్నా ప్రసాద

## సుమిత్ర

సుమిత్ర జ్ఞాన శక్తికి ప్రతీక. శ్రీమన్నారాయణుడు శ్రీరామ చంద్రునిగా అవతరిస్తే, శ్రీమన్నారాయణునికి సేద తీర్చే నిరుపమానమైన మృదు తల్పంగా సేవలందిస్తూ, భూభారాన్ని వహించే ఆదిశేషుడు లక్ష్మణస్వామిగా అవతరించాడు. శ్రీరామచంద్రుని అనుజుడైన లక్ష్మణస్వామి సర్వశత్రు వినాశకుడు. చక్రాయుధ సంభూతుడైన శత్రుఘ్నుడు వారిద్దరూ కవల పిల్లలుగా వుద్భవించారు. ఆ ధీర పుత్రులిద్దరికి జన్మనిచ్చిన పుణ్యశీలి, సుచరిత సుమిత్ర ఆమె సార్థక నామధేయురాలు. అందరితో స్నేహంగా వుండే సాధుశీలి, సుచరిత సుమిత్ర, మైత్రీభావనకు ఆమె ప్రత్యక్ష ప్రతీక. ఆమె నామధేయంలోనే ప్రత్యేకత వున్నది.

పట్టమహిషి కౌసల్య కోసలరాజ పుత్రిక కనుక కౌసల్యగా పేర్కొన్నారు. దశరథమహారాజు ముద్దుల భార్య కేకయ రాజ పుత్రిక కనుక, కైకేయి అయింది. కాని సుమిత్ర నామధేయం ఆమె పుట్టినింటిని తెలియజేసేది కాదు. ఆమె స్వభావమును, గుణాలను మాత్రమే తెలియజేస్తుంది. ఆమె సుజన మిత్ర. సుగుణ నిధియైన సుజ్ఞాన నిధి. బాహ్య కథా పరంగా సుమిత్ర పాత్ర ప్రయోజనం స్వల్పం కావచ్చు. కాని పరమార్థ భావములో సుమిత్ర పాత్ర చాలా విశిష్టమైనది. సత్యము, ధర్మము, శాంతి, సహన వివేకాదులతో మిళితమైన గుణ సంపదగల సుమిత్రాదేవి సార్థక నామధేయురాలు.

సుమిత్ర మిత భాషిణి, సుభాషిణి, ప్రియభాషిణి. ఆమె హృదయము గంభీరమైన జ్ఞాన సముద్రము. శుద్ధ సత్త్వ పూరితమైన ఆమె వాక్కులు స్థిర, ధర్మశాసనములు. ఇట్టి విజ్ఞాన గనిగా సతీరత్నమైన సుమిత్ర పాత్రను పోషించి, తన అమేయమైన వాగ్విభూతిని, సర్వతోముఖముగ భాసింపజేశాడు ఆదికవి వాల్మీకి మహర్షి.

వనవాసము చేయుటకు అనుజ్ఞ ఇవ్వమని శ్రీరామచంద్రమూర్తి తన మాతృదేవత కౌసల్యకు విన్నవించినట్లుగా, లక్ష్మణుడు వనవాసమునకు అనుజ్ఞ ఇవ్వమని, తన మాతృమూర్తి సుమిత్రను వేడుకొన్నాడు. కాని ఆ సందర్భంలో వారిద్దరి ప్రవర్తనలో ఎంతో

వ్యత్యాసమున్నది. శ్రీరామచంద్రుని దీవించి పంపిన కౌసల్యాదేవి వాక్కులకు, రామసేవాదురంధరుడై, కానలకేగుచున్న లక్ష్మణునకు మాతృమూర్తి యిచ్చిన సందేశమునకెంతో వ్యత్యాసమున్నది.

వనవాసమునకనుజ్ఞ యివ్వమని కోరిన రామచంద్రునితో కౌసల్య అన్న మాటలు కరుణా రస భరితమై, అతిశయమైన పుత్రప్రేమను వ్యక్తం చేస్తాయి. ఆమె లౌకిక ప్రేమ భావనాపూరితమై, తన 'ఇచ్ఛాశక్తి'నే ప్రధానముగ చాటుచున్నది. ఆమె దుస్సహ వేదనాభారమెంత గాఢమైనదో వ్యక్తము చేస్తున్నది. అందుచేత శ్రీరామచంద్రుడు ఆమెకు నీతిని ప్రబోధము చేయవలసి వచ్చింది.

కాని, అదే సందర్భములో సుమిత్ర పలికిన పలుకులు పంచదార చిలుకలవంటివి. లక్ష్మణస్వామి వనవాసమునకు అనుజ్ఞ కోరినప్పుడు, సాధారణమైన మాతృ ప్రతిస్పందన ఎలా వుండేదంటే, 'నాయనా! నీవు అరణ్యానికి పోవలసిన నిమిత్తమేమిటి? నిన్ను వనవాసం చేయమని నీ జనకుడు ఆజ్ఞాపించలేదు కదా. నీ జ్యేష్ఠ సోదరుడు శ్రీరామచంద్రుడు నిన్ను రమ్మనమని శాసించలేదు కదా. నూతన వధువు ఊర్మిళను వదలి వెళ్లడం పాడికాదు. నీకు దూరంగా నీ తల్లి మనలేదు. సకల రాజ సంపదను, భోగభాగ్యములను సతీసమేతంగా అనుభవిస్తూ, అయోధ్యలో ఆనందంగా వుండు నా ముద్దుల కుమారా!' అని కోరేది. కానీ, అలా మాట్లాడి వుంటే ఆమె సుమిత్రయే కాదు. సుమిత్రాదేవి జ్ఞానశిఖరాన్ని అధిష్ఠించిన స్థిత ప్రజ్ఞురాలు. గుజ్జు రూపమున వున్న శ్రీహరివలె, ఆమె పలికిన వ్యాసవాక్సుధ త్రివిక్రముని వలె ప్రతిభావంతము, పరిమళభరితము. లక్ష్మణస్వామి వనవాసమున కనుజ్ఞ యివ్వమని ప్రార్థించినప్పుడు ఆ మాతృశ్రీ పలికిన పలుకులు సువర్ణాక్షరములతో లిఖింపదగినవి. మహోత్తమ ధార్మిక శాసనములు చిరస్మరణీయమై, రామాయణ కావ్య ప్రతిభ, కీర్తి, ప్రతిష్ఠలను, యినుమడింప చేసిన మహావాక్యములనడంలో కించిత్తైనా అతిశయోక్తి లేదు.

ఈ సందర్భమున వాల్మీకి మహర్షి సుమిత్ర ప్రబోధ భావమంతయు ముక్తసరిగా మూడు సూక్తులతో ముగించారు. సుమిత్ర శీలప్రభావమంతా ఆ మూడు సూక్తులలో ఇమిడి వున్నది. త్రిగుణాతీతమై, త్రైలోక్యపూజనీయ వాక్కులు. రామం దశరథం విద్ధి । మాం విద్ధి జనకాత్మజా । అయోధ్యామటవీం విద్ధి । గచ్ఛతాత యథా సుఖమ్ ॥

రామం దశరథం విద్ధి - ఎంతో భావ పరిజ్ఞానంతో ఎంతో వేదనా భరితముతో, అగాధ భావావేశముతో అన్న మాటలవి. నాయనా! లక్ష్మణా! ఇక నీకు అన్నయు, తండ్రియు వేరుగా వుండబోరు. కావున రామునే దశరథునిగా భావింపుము. తండ్రిని గురించిన అశుభవాక్యమును వ్యంగముగా ప్రకటించింది. రామగత ప్రాణుడైన దశరథుడు రాముని చూడకుండా 14 ఏండ్లు బ్రతికి వుండగలరా! అన్న భావముతో రామచంద్రునే పితృ దేవునిగా భావించి, సేవించమన్నది. మాం విద్ధి జనకాత్మజాం - ఇహ తండ్రి గతిస్తే తల్లియైన నేను వుంటానని నమ్మకం ఏమున్నది? కనుక సీతమ్మను నీ తల్లిగా, రాముని నీ తండ్రిగా భావించి, సేవించి తరించు.

-సశేషం

మీ మాసపత్రిక చందా నెంబరు LM అనే అక్షరాలతో ప్రారంభమయితే మీ చందా గడువు ఇప్పటికే ముగిసినది. అయినా శ్రీగురుదేవుల ఆధ్యాత్మిక సంపద అందరికీ అందజేయాలనే మహదాశయంతో ట్రస్టువారు స్వంత ఖర్చుతో ఇంకా పత్రిక మీకు పంపుతున్నారు. కనుక దయచేసి 1,116 రూలు చెల్లించి మీ చందాను పునరుద్ధరించుకొనవలసినదిగా విజ్ఞప్తి.

**సమర్థ సద్గురు మాసపత్రిక పాత ప్రతులను ఆన్‌లైన్‌లో చదవడానికి మీ స్మార్ట్‌ఫోన్‌తో ఈ ప్రక్కన ఇవ్వబడిన QR CODE స్కాన్ చేయండి.**

## శ్రద్ధాంజలి

శ్రీబాబూజీ చిరకాల భక్తులు, ఆశ్రమ స్థిరనివాసులు, అయిన శ్రీమతి మావులేటి వీర రాఘవమ్మ(శ్రీ మాతాజీవారి తల్లి)గారు 24-9-2019 మంగళవారం నాడు శ్రీసద్గురు సాయుజ్యం పొందారు. వీరి వయస్సు 93 సంవత్సరాలు. శ్రీసద్గురు దేవులు వీరి ఆత్మకు శాంతిని ప్రసాదించెదరు గాక! వీరి బంధు మిత్రులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

# సత్సంగామృతం - 1

- మురళీ

శ్రీ బాబూజీ మహరాజ్ వారి దివ్యబోధామృతం 2-7-1980

"ఆత్మానందం ఎంత గొప్పది! భగవంతుడు సర్వ వ్యాపకుడు. ఆత్మ సుఖమే సుఖము. ఆత్మానందము పొందిన వారికి ఈ ప్రపంచ సుఖములు ఎంతటివి? జన్మ వచ్చిన తరువాత ఈ ఆనందము పొంది తీరవలసినదే. ప్రపంచానందము యొక్క రుచి కొంతవరకే, మరి భగవన్నామంలో వున్న ఆనందం? శరీరం అంతా వ్యాపించి ఎంతో హాయినిస్తుంది. అటువంటి హాయిని పొందాలంటే 'సత్సంగత్వే నిస్సంగత్వం, నిస్సంగత్వే నిర్మోహత్వం, నిర్మోహత్వే నిశ్చలతత్వం, నిశ్చలతత్వే జీవన్ముక్తిః' అన్నారు శ్రీ శంకర భగవత్పాదులవారు. ఎందరో మానవుల వలన విమర్శలొస్తున్నాయి. మాయ ఎన్నో విధాల ప్రయోగం చేస్తుంది. 'ఏరా! కనిపించని భగవంతుని కోసం ఇలా ప్రాకులాడుతున్నావు?' అని మాయ పన్నుతుంది. వీటన్నిటినీ జయించాలి. ఏకైక లక్ష్యార్థముతో గమ్యస్థానం చేరాలి.

గురు తత్త్వాన్ని అర్థం చేసుకుని జీర్ణించుకోవాలి. దాని బలం పొందాలి. ఆ శక్తి ద్వారా నీలోని దుష్ట శక్తులను హరింపజేసి, నీకు భగవంతునికి మధ్య వున్న అహంకారమనే అడ్డుతెర తొలగిస్తే అద్వైతమగు పరమాత్మ వస్తువు నీవే తెలుసుకుంటావు. ఏకమేవాద్వితీయమైన అంశయే నేను, ఆ భగవంతుని కిరణమే నేను అని తెలుసుకుంటావు. అడ్డుగా వున్న వస్తువులను తొలగించుకోవాలంటే గురుకృప కావాలి. దాని వలననే అడ్డు తొలగుతుంది." అన్నారు శ్రీబాబు.

## శ్రద్ధాంజలి

శ్రీబాబు చిరకాల భక్తులు, ఆశ్రమ స్థిరనివాసులు అయిన శ్రీ చేబోలు వెంకట నారాయణ ప్రసాద్‌గారు 19-10-2019 శనివారం నాడు శ్రీసద్గురు సాయుజ్యం పొందారు. వీరి వయస్సు 86 సంవత్సరాలు. సద్గురుదేవులు వీరి ఆత్మకు శాంతిని ప్రసాదించెదరు గాక!

వీరి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

# మాతృశ్రీ వీర రాఘవమ్మ ప్రసాదగారికి నివాళి

- రమణ ప్రసాద్

గుండు గొలను వాస్తవ్యులు శ్రీమావులేటి చిరంజీవిరాజు గారి ధర్మపత్ని, శ్రీ కాళీ వనాశ్రమ పీఠాధిపతి యోగిని శ్రీ చంద్ర కాళీ ప్రసాద మాతాజీ వారి కన్న తల్లిగారైన శ్రీమతి వీర రాఘవమ్మ ప్రసాద గారు ది. 24.09.2019 శ్రీ గురు దశమి పుణ్య తిథిన , మంగళవారము రోజున శ్రీగురు సాయుజ్యం పొందారు. వీరి వయస్సు 93 సంవత్సరములు.



1948వ సంవత్సరంలో గుండుగొలను గ్రామంలో, శ్రీమతి వీర రాఘవమ్మగారి సోదరులైన శ్రీగోపాలరాజు గారి ఇంట్లో వీరికి ప్రప్రథమంగా శ్రీబాబు దర్శనభాగ్యం లభించింది. ఉయ్యాలబల్ల పైన కూర్చుని ఉన్న శ్రీబాబుని దర్శించినప్పుడే ఈమెకు భగవద్దర్శనమైనంత ఆనందం కలిగింది. ఆ తరవాత శ్రీ చిరంజీవిరాజుగారు ప్రథమ దర్శనంతోనే శ్రీబాబును భక్తి పాశాలతో కట్టివేశారు. శ్రీ బాబు చిరంజీవిరాజు గారికి మంత్రదీక్షను ప్రసాదించారు.

శ్రీ చిరంజీవిరాజుగారు, వారి తల్లిగారైన శ్రీమతి శేషమాంబ గారు, వారి ధర్మ పత్ని శ్రీబాబును వారి గురువుగా. దైవంగా త్రికరణ శుద్ధిగా భావించి అత్యంత భక్తి శ్రద్ధలతో సేవించుకోవటం మొదలు పెట్టారు. శ్రీ చిరంజీవిరాజుగారు 1963లో శ్రీశైల క్షేత్రంలో తాము కోరిన మేరకు, శ్రీబాబు సన్నిధిలో ఆ సదాశివునిలో ఐక్యమయ్యారు.

1955లో శ్రీ రాఘవమ్మగారు నిండు గర్భిణిగా ఏలూరు ఆసుపత్రిలో ఉన్నారు. అప్పుడు పోతునూరులో శ్రీ దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు జరుగుతున్నాయి. శ్రీబాబు ప్రతిరోజూ జగన్మాత పూజా కుంకుమను, తీర్ధ ప్రసాదాలను ఆమెకు పంపేవారు. పూజలు పూర్తి అయినాయి. ఆశ్వయుజ పూర్ణిమనాడు అశ్వినీ నక్షత్రాన

శ్రీరాఘవమ్మగారు ఆడ శిశువును ప్రసవించారు, ఆమెకు " చంద్ర శేషమాంబ" అని నామకరణం చేశారు. ఆమెయే శ్రీబాబు స్వస్వరూపలయం అనంతరం ఆశ్రమ పీఠాన్ని అలంకరించిన "యోగిని శ్రీ చంద్ర కాళీ ప్రసాద మాతాజీ" వారు.

1972లో అశ్రమ స్థాపన జరిగింది. అప్పటినుంచి శ్రీ రాఘవమ్మగారు, శ్రీమాతాజీవారు ఆశ్రమంలోనే ఉంటూ సేవ చేసుకుంటున్నారు. శ్రీబాబు దర్శనార్థం వచ్చిన భక్తులకు అతిథి సత్కారాలు చేయటంలో శ్రీ రాఘవమ్మగారిది పెట్టింది పేరు.

1966లో భక్తులందరితో చేసిన సంపూర్ణ ఉత్తరదేశ యాత్రలో శ్రీ రాఘవమ్మగారు, చంద్ర(శ్రీమాతాజీ) ఉన్నారు. యాత్రలో చంద్ర తీవ్ర అస్వస్థతకు గురి అయ్యారు. శ్రీబాబు చంద్ర హృదయంపైన హస్తం ఉంచి యోగ సమాధి నిష్ఠులై చంద్రకు పూర్ణ స్వస్థత చేకూర్చి రాఘవమ్మగారి చేతిలో పెడుతూ," జగన్మాత నీ బిడ్డను పునర్జీవితురాలిని చేసింది" అన్నారు. రాఘవమ్మగారు ఆనందభాష్పాలతోశ్రీగురు చరణాలను అభిషేకించి," మీ జగన్మాత గట్టెక్కించటం యేమిటో మాకు తెలియదు, కాని మాకు మాత్రం జగన్మాతా తమరే! సద్గురుదేవులూ తమరే! బంధువూ, మిత్రుడూ, మా సర్వస్వము తమరే బాబూ! అన్యధా శరణం నాస్తి, త్వమేవ శరణం మమ" అన్నారు. "తథాస్తు!" అన్నారు శ్రీబాబు.

శ్రీ రాఘవమ్మగారు ఆశ్రమవాసం చేస్తూ, శ్రీబాబు దర్శనం కోసం వచ్చిన భక్తులను సేవించుకుంటూ, శ్రీమాతాజీ పీఠాధిపతి అయిన తరువాత శ్రీ మాతాజీలో శ్రీగురుదేవులను దర్శించుకుంటూ, ఆమెను గురుమాతగా కొలుస్తూ నిరంతర గురు ధ్యానంలో గడిపి ఆ కాలాన్ని తమ నిజకాలంలో జమ చేసుకొన్నారు. కొంత కాలంగా అస్వస్థతగా వుంటున్నా గురుస్మరణలోనే ఉంటూ శ్రీగురుదేవులలో ఐక్యమైన ధన్యజీవి శ్రీ వీర రాఘవమ్మ ప్రసాద గారు. ఇది ఆశ్రమవాసులందరూ తీరని లోటుగా భావిస్తున్నారు.

భక్తులందరూ వీర రాఘవ్మగారికి ఘన నివాళులు అర్పించారు.

# శ్రీనారాయణ ప్రసాద్‌గారికి ఘన నివాళి

- రమణ ప్రసాద్

ది. 19.10.2019 శనివారం రాత్రి 11గం॥45ని.లకు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్న శ్రీ నారాయణ ప్రసాద్ వారు గురుసాయుజ్యం పొందారు. శ్రీమాతాజీ వారు రక్ష పెట్టగా వారి చూపులో చూపు నిలిపి తృప్తిగా, ప్రశాంతంగా కన్ను మూశారు. వారు స్వస్వరూప లయం పొందారు. వారి వయస్సు 86 సంవత్సరములు.



ఆయన భార్య రాధమ్మగారు 2000 సం.లో గురు సాయుజ్యం పొందారు. వారికి సంతానం లేదు. శ్రీబాబు, "నేనుండగా మీకు సంతానం లేదనే లోటు ఉండదు. జనన మరణ విషవలయం నుండి ముక్తిని పొందించగల పుత్రుణ్ణి మీరు పొందే వున్నారు" అన్నారు. శ్రీ నారాయణరావు దంపతులు ఆనందంతో తలమునకలవుతూ, శ్రీగురుదేవుల దివ్య చరణములను తమ హృదయానికి హత్తుకుని, "మాకు తల్లీ, తండ్రీ, గురువు, దైవం, పుత్రుడు, మిత్రుడూ అన్నీ మీరే బాబూ" అన్నారు.

శ్రీ నారాయణరావుగారు 1988లో పదవీ విరమణ చేసి వచ్చి ఆశ్రమ నివాసం చేస్తున్నారు. డిశంబరు 1988లో శ్రీగురుదేవులు స్వస్థాన ప్రవేశం చేశారు. అప్పటినుండి శ్రీనారాయణరావుగారు ఆశ్రమ పీఠాధిపతి పూజ్య యోగిని శ్రీ చంద్ర కాళీ ప్రసాద మాతాజీ వారిలో శ్రీబాబును చూసుకుంటూ కాలం గడిపారు. శ్రీమాతాజీవారు వారికి గురు ప్రేమను అందించటమే గాక, తల్లి అనురాగాన్ని, ప్రేమను అందించారు. శ్రీ మాతాజీ ఆధ్యాత్మిక ప్రచారానికి దేశ విదేశాలలో ఎక్కడికి బయలుదేరినా శ్రీ నారాయణ రావుగారు కనుల నీరు నింపుకునేవారు. శ్రీ మాతాజీ వారిని ఊరడించిన తరువాతే తమ ప్రయాణాన్ని కొనసాగించేవారు.

వారి మనస్సు నవనీతం. వారి పలుకులు కఠినంగా అనిపించినా వాటి వెనుక దాగి ఉన్న వారి ప్రేమానురాగాలు తొణికిసలాడుతుంటాయి.

ట్రస్ట్ సెక్రటరీగా ఆశ్రమానికి తమ అమూల్యమైన సేవలను

అందించారు. వారి మాటలలో, "నా సేవా సమయంలో, ట్రస్ట్ సెక్రటరీగా, ఏ పనిమీద వెళ్ళినా, ఆశ్రమం పేరు, శ్రీగురుదేవుల పేరు చెప్పేసరికి, అసంభవమనుకున్న సందర్భాలలో కూడా ఆఫీసర్ల వద్దనుండిగాని, వ్యాపారస్థుల వద్దనుండిగాని, మహాత్ముల వద్దనుండిగాని, భక్త సోదరుల వద్దనుండిగాని అమూల్యమైన సహకారం లభించింది. అన్ని సేవా కార్యక్రమాలలోనూ, అనుక్షణమూ, 'అమ్మలగన్న అమ్మ' అయిన పూజ్య మాతాజీ నన్ను పసివానివలె కంటికి రెప్పగా కాపాడుతూ, శ్రీబాబు ఆశీస్సులను అందిస్తూ, అనుక్షణమూ వెన్ను తట్టి స్ఫూర్తిని అందిస్తూ, నాకు ప్రాణ శక్తినీ, మేధాశక్తినీ, మానవ సహజమైన నా లోటుబాట్లను సరిదిద్దుతూ అన్ని రంగాలలోనూ నాకు విజయాన్ని అందించారు. శ్రీబాబు జన్మ జన్మలనుండి కాపాడుతూ వచ్చి, ఇప్పుడు అమ్మరూపంలో నాకు పరిపూర్ణ రక్షణనిస్తున్నారు. ఆమె పరిపూర్ణ గురు రక్షణయే నా జీవితమునకు సార్థకత కలిగించి శ్రీగురు సాయుజ్యమును ప్రసాదించగలదని నా ప్రగాఢ విశ్వాసము." అన్నారు.

ఆ విధంగానే శ్రీ మాతాజీ వారు శ్రీనారాయణరావుగారి చివరి క్షణాలలో వారి వద్ద వుండి, రక్షనొసగి, తత్త్వ బోధ చేసి వారిని శ్రీగురు సాయుజ్యాన్ని పొందింపజేశారు.

శ్రీ నారాయణరావుగారు శ్రీరామాలయ ప్రాంగణంలోని సత్సంగ మందిరాన్ని బాగా పెద్దదిగా పెంచి కాంక్రీటు భవనంగా చేయటంలో తమ సహాయ సహకారాలను అందించారు. శ్రీగురుదేవులు స్వస్వరూపలయం అనంతరం శ్రీమాతాజీవారు తలపెట్టిన బృందావన నిర్మాణం సకాలంలో జరగటానికి ఎంతో కృషి చేశారు.

శ్రీ పరాశర ప్రసాద్ వారు గ్రంథస్థం చేసిన, 'శ్రీ బాబూజీ దివ్యస్మృతుల'ను ప్రతిరోజూ సాయంకాల ప్రార్థన తరువాత భక్తులకు చదివి వినిపించేవారు.

వారు క్రమశిక్షణకు, సమయ పాలనకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేవారు. ఒకరోజున శ్రీ దేవీనవరాత్ర మహోత్సవాలలో శ్రీబాబు పాద నమస్కారానికి తమ అనుమతిని సౌంజ్ఞద్వారా తెలుపగానే, భక్తులందరూ ఒక్కసారిగా లేచారు. ఇది గమనించిన శ్రీ నారాయణరావు గారు 'మీరందరూ క్రమశిక్షణ పాటించాలి. అందరూ ఒకేసారి లేవకూడదు. వాలంటీర్లు లైను ప్రకారం లేపుతారు' అనగానే భక్తులందరూ వారి సూచనను పాటించారు. ఆ పద్ధతి ఈనాటికీ కొనసాగుతున్నది. వారు ఏ కార్యక్రమానికి లేటుగా వచ్చేవారు కాదు. వారు ఇలా అనేవారు, "నేను 7 నిముషాలు ముందుగా ఇంటినుండి బయలుదేరి నిర్థారిత సమయానికి బృందావనం చేరుతాను" అని. ఈ విధంగా వారు ఎన్నో విషయాలను చెప్పి వాటిని ఆచరించి చూపేవారు.

"విశ్వాసం, గురువాజ్ఞా పాలన ముఖ్యం" అని నొక్కి చెప్పేవారు. "మీరు ఏ కఠోర సాధనలు చేయలేకపోయినా, నిరంతరం 'ఓంబాబు' అనుకోండి చాలు తరిస్తారు" అని మూడక్షరాల మంత్రాన్ని మనకందరికీ సూచించిన శ్రీనారాయణ ప్రసాద్ గారు ధన్యులు! వారి వాక్కులు, ఆచరణ మనందరికీ శిరోధార్యం!

## హైదరాబాదు శాఖలో కార్యక్రమాలు

**నవంబర్ 2019**

8 శుక్ర - చిలుక ఏకాదశి (కార్తీక శుద్ధ ఏకాదశి)

9 శని - క్షీరాబ్ది ద్వాదశి - సా॥ 5-30 గం. శ్రీసద్గురుపాదపూజ.

12 మంగళ - కార్తీక పౌర్ణమి - (గురుపౌర్ణమి) - సా॥ 5-30 గం. శ్రీసద్గురుపాదపూజ.

21 గురు - శ్రీగురుదశమి. శ్రీబాబూజీ ఆరాధన. సా॥ 5-30 గం. శ్రీసద్గురుపాదపూజ.

**డిసెంబర్ 2019**

2 సోమ - సుబ్రహ్మణ్య షష్ఠి

3 మంగళ - శ్రీబాబూజీ స్వస్వరూపలయం చెందిన రోజు. సా॥ 5-30 గం. శ్రీసద్గురుపాదపూజ.

7 శని - గీతా జయంతి. సా॥ 5-30గం. శ్రీ సద్గురుపాదపూజ, భక్త సమారాధన.

11 బుధ - మార్గశిర పౌర్ణమి, దత్తజయంతి - సా॥ 5-30 గం. శ్రీసద్గురుపాదపూజ.

16 సోమ - శ్రీధనుర్మాస వ్రత ప్రారంభం.

21 శని - శ్రీ గురుదశమి - శ్రీసద్గురుపాదపూజ.

25 బుధ - క్రిస్మస్ - ఉదయం 11 గం. శ్రీసద్గురుపాదపూజ.


జ్ఞానాగ్ని
మధుప
ఈ నల్లని బొగ్గులో తెల్లని పదార్థం దాగి ఉంది. దానిని వెలికితీయండి.
1
నమకచమకాలతో ఎంత అభిషేకం చేసినా ఇది తెల్లగా మారదే?
2


ఎన్ని పుణ్యనదులలో ముంచినా ఇది తెల్లగా మారదే?
3


గుర్వుగారు మొన్న భగవద్గీత చెబుతూ మన నల్లని అజ్ఞానం తెల్లని జ్ఞానంగా మారే ఉపాయం చెప్పారు కదా!
4


'జ్ఞానాగ్ని దగ్ధ కర్మాణి' అంటే జ్ఞానమ్మనే అగ్నిలో మీ కర్మలన్నీ దహించిపోయి మీరు పరిశుద్ధులుగా మారుతారు.
5


ఆ! ఇదే సరైన ఉపాయం.
6


మేము ఎంత ప్రయత్నించినా మా బొగ్గులు నల్లగానే ఉన్నాయి గురుదేవా!
7


నేను నా బొగ్గుముక్కన్ను అగ్నిలో కాలిస్తే ఈ విభూతి వచ్చింది గురుదేవా!
గురుబోధను చక్కగా అర్థం చేసుకున్న నువ్వే ఉత్తమ శిష్యుడివి నాయనా!
'జ్ఞానాగ్ని దగ్ధకర్మాణి' అని ఆ గీతాచార్యుడు చెబితే 'ధ్యానాగ్ని దగ్ధకర్మాణి' అని మీ హృదయబాబు చెబుతున్నారు.
8

# శ్రీ కృష్ణం వందే జగద్గురుమ్ - సుషుమ్నా ప్రసాద

**పరిత్రాణాయ సాధూనాం, వినాశాయచ దుష్కృతామ్।**
**ధర్మ సంస్థాప నార్థాయ సంభవామి యుగేయుగే॥**

శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీత నాల్గవ అధ్యాయం, జ్ఞానయోగంలో అర్జునుని ఉద్దేశించి. తాను ప్రతి యుగంలో సాధుజన సంరక్షణకు, దుష్కృత్య నివారణకు, అవతరించి, మానవాళిని సంరక్షిస్తానని, అభయమిచ్చారు. తాను సృష్టించిన జీవరాశికి తానే సంరక్షకుడు కదా. యుగయుగాలుగా, తరతరాలుగా జీవకోటి ఎదుర్కొనే సమస్యలకు అనుగుణంగా వారిని సంరక్షించడానికి అనేక అవతారములను ధరించవలసి వచ్చింది. వాటిలో ప్రాముఖ్యంగా భగవానుని దశావతారములను గురించి పేర్కొంటారు. ఈ దశావతారములలో పరిణామ సిద్ధాంతము ఇమిడి వున్నది. భగవానుడు అన్ని రూపాలు తనవే, అన్నింటిని సృజించినది తానే అని నిరూపించుకోవడానికి ముందుగా జలచరమైన మత్స్యము



(చేప)ను పేర్కొంటాము. దానినే మత్స్యావతారము అంటాము. రెండవది జలచరము, భూచరము అయిన కూర్మావతారము (తాబేలు)గా పేర్కొంటాము. మూడవది కేవలం భూచరమైన వరాహావతారం. మామూలుగా మానవుడు వరాహాన్ని ఏవగించుకుంటాడు. కానీ, భగవానుడు తాను సృష్టించిన సృష్టిలో ప్రతిదీ తన స్వరూపమే అని నిరూపించడానికి వరాహావతారమును ధరించాడు. తరువాత మృగము మనిషి కలిసిన అవతారాన్ని ధరించాడు. మృగరాజు ముఖంతో, మానవ శరీరంతో నృసింహావతారంగా అవతరించి హిరణ్యకశిప సంహారం చేశాడు. తరువాత పరిణామ దశలో కురుచ మానవునిగా వామన

మూర్తి అవతారం ఎత్తారు. నృసింహ అవతారము, వామనావతారము రెండూ కృతయుగానికి చెందినవి. వామన మూర్తిగా ప్రభవించి దానవ సార్వభౌముడు బలిచక్రవర్తి మదమణిచి 'దానసార్వభౌము'నిగా నిరంతరం ప్రకాశించేటట్లు చేసిన దయాకరుడు భగవానుడు.

తరువాత త్రేతాయుగంలో భార్గవ రామునిగా భాసిల్లాడు. క్షత్రియ నిర్మూలానికి నడుము బిగించాడు. తదుపరి రఘువంశ దీపకుడైన శ్రీరామచంద్ర ప్రభువు పరాక్రమానికి తలవంచి అవతార నిష్క్రమణ చేశాడు. దశావతారములన్నింటిలో శ్రీరామ, శ్రీకృష్ణ అవతారములను పరిపూర్ణ అవతారములుగా పేర్కొంటాము. ఎందుకంటే అంతకుముందు అవతారములన్నీ ఒక మిషతో వచ్చి, తత్త్వయోజనమును సాధించి నిష్క్రమించాయి. కానీ రామావతారము, కృష్ణావతారమిందుకు భిన్నమైనవి. సంపూర్ణ మానవావతారములతో సర్వ సృష్టిని మరిపించి, మురిపించారు. ఆ ముగ్ధ మోహనావతారములను దర్శించి, తరించిన మానవులందరూ తపస్సంపన్నులు, దైవాంశ సంభూతులు. ఈ రామకృష్ణావతారములలో కూడా ఎంతో వైవిధ్యం వున్నది. శ్రీరామచంద్రుడు ఆదర్శమూర్తిగా అవతరించి, ధర్మావతారముగా వినుతికెక్కి తన్ననుసరించి తరించమని ప్రబోధించిన కరుణామయుడు.

ఇక ద్వాపర యుగంలో మన కథానాయకుడైన శ్రీకృష్ణ భగవానునిది మహిమావతారము. 'న భూతో న భవిష్యతి' అని నిరుపమానమైన లీలలను మహిమలను ప్రదర్శించి భక్తుల హృదయాలను దోచుకున్న జగన్మోహనావతారము శ్రీకృష్ణ భగవానునిది. తాను దివి నుండి భువికి దిగి రాకముందే మహిమను ప్రదర్శించిన మహనీయ మూర్తి. సాధువులకు ఎంత సన్నిహితుడో, దుష్టుల పట్ల సింహ స్వప్నముగా నిరంతరము వారి గుండెల్లో దడ పుట్టించేవాడు.

శ్రీకృష్ణపరమాత్మది ప్రేమావతారము, మహిమావతారము. తనను ప్రేమించి, సేవించేవారిపై ప్రేమామృతపు చిరుజల్లులు వర్షింపజేసేవాడు. స్వామిని ద్వేషించేవారిపై అగ్నివర్షం కురిపించేవాడు. వారి మనుగడ అడుగడుగునా, దుర్భరంగా వుండేది. మృత్యువు ఒడిలో వున్నట్లు వారి జీవితాలు నరక ప్రాయంగా వ్యథాపూరితంగా వుండి, భయవిహ్వలులై సంచరించేవారు. అందుకు ప్రథమ తార్కాణం

కంసమహారాజే. శ్రీకృష్ణమహిమ అద్భుతమైనది. అది జాతి, దేశ, లింగ, కులాతీతమైనది. ముద్దుల, మురిపాల మురళీ కృష్ణుడు సర్వజీవులను సమదృష్టితో చూసేవాడు. భేద బుద్ధి వుండేది కాదు. ఎందుకంటే భగవానుడు కాలాతీతుడు, గుణాతీతుడు, అభేద స్వరూపుడు. శిష్టులను సంరక్షిస్తూ, దుష్టులను శిక్షించేవాడు. కానీ ఆ శిక్షణలో కూడా రక్షణ వున్నది. ఎందుకంటే శ్రీకృష్ణ పరమాత్మ అనంత ప్రేమ స్వరూపుడు. ద్వేషమనేది కృష్ణ స్వామి నిఘంటువులోనే లేదు.

-సశేషం

***శ్రీబాబూజీతో అనుభవాలు***

- మధుప

శ్రీ బాబూజీ మహరాజ్ వారు ఒకసారి బంగారురాజు గారిని 'నాకు తాటి రొట్టె పెడతావా?' అని అడిగారు. అప్పుడు తాటిపండ్ల కాలం కాదు. అయినా ఆయన శ్రీబాబూజీ అడిగారు కదా అని, సైకిల్ ఎక్కి ఊరంతా తిరిగి తిరిగి ఎంతో వెదికారు తాటిపండు కోసం. కాని ఎక్కడా ఒక్క తాటిపండు కూడా దొరకలేదు. ఒకకాలువ ఒడ్డున నిలబడి ఆయన నిరాశగా 'ఓం బాబు, ఓం బాబు' అని నామస్మరణ చేయసాగారు. ఇంతలో ఆ కాలువలో ఎక్కడి నుంచో ఒక తాటిపండు కొట్టుకువస్తూ ఆయన కంటపడింది. వెంటనే ఆనందంతో కాలువలో దిగి, దానిని తీసుకుని, దానితో రొట్టె చేయించి, గురుదేవులకు సమర్పించుకున్నారు.

మా మామ్మ శేషమ్మగారు చెప్పేవారు - భీమవరంలో ఒకసారి సింగరాయపాలెం ఆయుర్వేదం డాక్టరుగారిని శ్రీబాబూజీ పిలిచి, నీకు ఈ జన్మ తరువాత ఒక పంది జన్మ వున్నది. దాని తరువాత మళ్ళీ మనిషివై గురువు అనుగ్రహంతో ముక్తిని పొందుతావు. మరి ఆ రెండు జన్మలూ ఎత్తుతావా? లేక ఈ జన్మలోనే అనుభవిస్తావా? నిర్ణయం నీదే' అన్నారు. 'అదేదో ఈ జన్మలోనే అనుగ్రహించండి బాబూ!' అని ఆ భక్తుడు వేడుకున్నాడు. కొన్ని రోజుల తరువాత ఆయన తనకు తెలియకుండానే అచ్చం పందిలాగా ప్రవర్తిస్తూ, మురికి గుంటలలో పొర్లాడుతూ కొంతకాలం గడిపి ఆ తరువాత మాములుగా అయ్యారు. ఆ తరువాత చక్కగా సాధన చేసుకుని ముక్తిని పొందారు.

## శ్రీ బాబూజీ మహరాజ్ అనుగ్రహముతో
## శ్రీ చంద్ర కాళీ ప్రసాద మాతాజీ వారి పర్యవేక్షణలో జరుగనున్న 'హరేరామ నామ సంకీర్తన, సత్సంగ సప్త సప్తాహాలు'

పైన వివరించిన కార్యక్రమాలు శ్రీఅన్నవరం శ్రీ సత్యదేవుని సమక్షంలో ప్రారంభమై, పంచారామాలలో సప్తాహములు చేసుకుని చివరిగా శ్రీకాళీవనాశ్రమంలో సంపూర్ణం చేయబడతాయి. ఈ విషయం భక్తులందరికి కరపత్రములు (పేంఫ్లెట్స్) ద్వారా తెలియపరచటమైనది.

కార్యక్రమ వివరములు : తె జా 4 గం.లకు సుప్రభాతం; 4గం 30 ని.లకు ప్రార్థన; 9గం.లనుండి 10 గం.ల వరకు శ్రీశ్రీనివాస రామానుజదాసు గారి ప్రవచనము;11 గం.లకు మరియు సాయంత్రం 6 గం.లకు శ్రీ మాతాజీ మరియు మహాత్ముల అభిభాషణము ఉంటాయి. ఈ సప్తాహాలలో అఖండ హరేరామ నామ సంకీర్తన శ్రీ శివాజీ, కామేపల్లివారి ఆధ్వర్యంలో జరుగును.

సప్త సప్తాహముల వివరములు : 1. ది.23.3.2019 నుండి ది,30.3.2019 వరకు అన్నవరం శ్రీ సత్యన్నారాయణ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ; *2. ది. 24.04.2019 నుండి ది. 01.05.2019 వరకు చాళుక్య కుమారారామం, శ్రీ బాలా త్రిపుర సుందరీ సమేత భీమేశ్వర స్వామి, సామర్లకోట;* 3, ది. 20.05.2019 నుండి ది.27.05.2019 వరకు భీమారామం, మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం ద్రాక్షారామం ; 4. ది.05.08.2019 నుండి ది.12.08.2019 వరకు సోమారామం, ఉమాసోమేశ్వర జనార్ధనస్వామివార్ల దేవస్థానం భీమవరం; 5. ది.17.09.2019 నుండి ది.24.09.2019 వరకు క్షీరారామం, శ్రీ పార్వతీ సమేత క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం, పాలకొల్లు; *6.ది.18.10.2019 నుండి ది.25.10.2019 వరకు అమరారామం, శ్రీ బాలా చాముండేశ్వరి సమేత శ్రీ అమరేశ్వరస్వామి ఆలయం ప్రాంగణం అమరావతి;* మరియు **7.ది.15.11.2019 నుండి ది.23.11.2019 వరకు శ్రీగురు ఆరామం, శ్రీ కాళీవనాశ్రమం (నంబూరు)లో** నిర్వహించబడును.

భక్తులందరూ బహు సంఖ్యాకంగా విచ్చేసి, ఈ కార్యక్రమాలను జయప్రదం చేయమని ప్రార్థిస్తున్నాము. భారీ ఎత్తున జరిగే ఈ కార్యక్రమాలు ఎంతో వ్యయ ప్రయాసలతో కూడినవి. కావున భక్తులు ఈ విషయాన్ని గుర్తించి, ధన రూపంలోను, అమూల్యమైన సేవలరూపంలోను తమ సహాయ సహకారాలను అందించమని భక్తులను ప్రార్థిస్తున్నాము. భక్తులు ఇచ్చే విరాళాలకు ఐ.టి యాక్ట్ 80 జి రాయితి లభిస్తుందని తెలియజేస్తున్నాము.

పూర్తి వివరాలకు ట్రస్ట్ ఆఫీస్ 0863 - 2293564;
కె.మురళీమోహన వర్మ సెల్ - 93983 34345 మరియు
కుమార స్వామి రాజా సెల్ - 93465 35357లను సంప్రదించగలరు.

# గుర్వష్టకమ్

- వారణాసి కాళీప్రసాద్ (అమెరికా)

సాక్షాత్తు పరమశివుని అవతారమైన ఆదిశంకరులు అందించిన ప్రస్థాన త్రయము, భాష్యాల, గ్రంథాల నడుమ 'గుర్వష్టకము' విశేషంగా సాధకులందరికీ మార్గాన్ని చూపించే ఒక మణిపూసవంటిది. మనకు కావలసినవి ఎన్ని వున్నా, గురుపాదాన్ని పట్టలేక పోయినప్పుడు జీవితమే వ్యర్థమన్న మూలవిషయముతో సాగే ఈ ఎనిమిది శ్లోకాలలో తరచి చూసిన కొద్దీ కొత్త విషయాలు అవగతమవుతాయి. శ్రీబాబూజీ మహరాజ్ శలవిచ్చినట్లు రత్నాలు, మణులు కావాలంటే సముద్రం లోతులలోనికి ప్రయాణం చేయవలసినదే!

ఈ శ్లోకాల అర్థాన్ని పరిశీలించే ముందు ఆలోచించ వలసిన విషయాలు కొన్ని వున్నాయి. అసలు శంకరులు ఏ పరిస్థితులలో ఈ అష్టకాన్ని రచించవలసి వచ్చింది? దాని పూర్వాపరాలు ఏమిటి? కేవలం సుమారు అయిదు సంవత్సరాల ప్రాయంలోనే కనకధారా స్తోత్రంతో లక్ష్మీ దేవి కటాక్షాన్ని పొంది, బంగారు ఉసిరికాయల వర్షాన్ని కురిపించ గలిగిన ఆదిశంకరులకు అసలు గురువు అవసరం వున్నదా? వారి రచనలలో అవసరం లేనిదే ఒక్క అక్షరాన్ని కూడా ఎక్కువగా వుపయోగించని శ్రీ శంకరులు ప్రతి శ్లోకంలో 'తతః కిమ్' అని నాలుగు మారులు ఎందుకు ప్రయోగించారు? నా ఊహకు శ్రీ గురుదేవులు అందించిన మేరకు వీటిని విశ్లేషణ చేయడానికి ప్రయత్నిస్తాను.

**గురువు ఆవశ్యకత -**

సాధారణంగా చాలామందిలో తలఎత్తే ప్రశ్న ఏమిటంటే, 'కారణ జన్ములకు, అతి చిన్నవయస్సులో ఆత్మజ్ఞానాన్ని పొందినవారికి కూడా గురువును ఆశ్రయించడం తప్పనిసరి అవుతుందా?' అని. ఇదే విషయాన్ని శ్రీకృష్ణ పరమాత్మ సహాధ్యాయి సుధాముడు ప్రస్తావిస్తూ 'కృష్ణం వందే జగద్గురుమ్' అని ముల్లోకాలలో పూజింపబడే నీకు కూడా గురువు అవసరం ఏమున్నదని ప్రశ్నిస్తాడు. అప్పుడు శ్రీకృష్ణుడు సుధాముడితో గురువు అందరికీ తప్పక అవసరమని, సాధనలో ఎంత పురోగతిని సాధించినా పరిపూర్ణ స్థితిని సాధించడానికి గురువు ఆలంబన అవసరమని వివరిస్తాడు. మరి నిరాకార నిరంజన రూపమైన ఆ

భగవంతుని 'ఉనికి' తెలియపరచేది కూడా సాక్షాత్తు గురువే కదా!

ఒక వివరణ ప్రకారం శంకరభగవత్పాదులు గురువుని అన్వేషిస్తూ బయలుదేరి నర్మదానది తీరంలో సంచరిస్తూ శ్రీగోవింద భగవత్పాదుల వారిని దర్శించడానికి 'ఓంకారేశ్వర్' వద్దకు వెడతారు. గోవిందాచార్యులు శంకరులను 'నీవెవరు?' అని ప్రశ్నిస్తే, శంకరులు ఆశువుగా చిదానంద అష్టకాన్ని ...'నేను ప్రాణాన్ని కాదు, పంచవాయువులను కాదు, రాగద్వేషాలకు అతీతుడను, పాపపుణ్యాలు నన్ను చేరవు, చిందానంద రూపుడైన శివుడిని నేనే' అని చెప్పారు. అప్పటికీ శ్రీగోవిందుడు ప్రసన్నమై దర్శనమివ్వకపోయేటప్పటికి శంకరులు ఎంతో ఆవేదనతో గుర్వష్టకాన్ని చెప్పారు - 'నాకు ఎన్ని వున్నప్పటికీ, ఎన్ని విషయాలు తెలిసినప్పటికీ, నేను ఎవరినైనప్పటికీ మీ పాదాన్ని పట్టలేకపోయినప్పుడు అవన్నీ నిరర్థకమని.' ఈ అష్టకాన్ని విన్నతరువాత శంకరుల ఆవేదనను అర్థం చేసుకుని గోవిందాచార్యులు శంకరులను తమ శిష్యునిగా స్వీకరిస్తారు.

ఇక్కడ మనం గమనించవలసిన విషయం ఒకటి వున్నది. అతి పిన్న వయస్సులోనే ఆత్మసాక్షాత్కారాన్ని పొందిన ఆదిశంకరులకే ఎంతో ఆవేదన పొందితేగాని గురువును ఆశ్రయించే అవకాశం దొరకలేదు. అలాంటిది ఎంతో సులభంగా, అనాయాసంగా శ్రీబాబు పాదాన్ని పట్టే అవకాశం పొందిన మనందరమూ ఎంత ధన్యులమో కదా!

**గురోరంఘ్రిపద్మే మనశ్చే న లగ్నం -**

శ్రీబాబూజీ మహరాజ్ 'నీ మనస్సు నారాయణుడి పాద పద్మముల యందు నిలిచినా, నారాయణుడి పాదపద్మములు నీ మనస్సు నందు నిలిచినా ఇక జపతపములేల?' అనేవారు. అంటే సాధకుడి లక్ష్యం గురుపాదపద్మముల మీద మనస్సు లగ్నం చేయడమే అన్నమాట. బహుశ ఈ గుర్వష్టకం సారాంశాన్ని శ్రీబాబు ఎంతో సరళంగా, సులభంగా, ఒక్క వాక్యంలో శలవిచ్చారేమో అన్న భావన కలుగుతోంది. శ్రీ శంకరుల 'షట్పది' లో కూడా సాధకుడు షట్పదియై (ఆరుకాళ్ళ భ్రమరమై) భగవంతుని పాదపద్మములలోని మధువును గ్రోలడానికి తపిస్తున్నట్లు వివరిస్తారు. భ్రమరము నిశ్చలమై, ఏ మాత్రమూ కదలిక లేకుండా ఎలా తేనెను ఆస్వాదిస్తుందో, అలాగే సాధకుడు కూడా అరిషడ్వర్గాలను జయించి, మనస్సును లయంచేసి, భగవంతుని

పాదపద్మములలోని మధువును గ్రోలతాడు. శ్రీబాబు 'కమల ముఖ రామ భజన ఖోదియా' అన్న కబీర్ కీర్తనను వివరిస్తూ సాధకుడు శుద్ధ మనస్కుడై, భగవంతుని యందు మనస్సు లగ్నం చేసినప్పుడు భగవంతుడే షట్పదియై సాధకుని మనోపద్మములోని మధువును గ్రోలతాడని, అందుకే కమలముఖుడని పిలువబడతాడని వర్ణించారు. ఏ రకంగా భావించినా ఈ అష్టకానికీ, షట్పదికి ఎంతో దగ్గర సంబంధం వున్నదనిపిస్తోంది.

**తతః కిం తతః కిం తతః కిం తతః కిం?**

తతః కిం? అనే శబ్దము ఒక అసంపూర్ణ స్థితిని, ఎన్ని వున్నా నిష్ప్రయోజనమే కదా, ఇక తదుపరి గమ్యం, కర్తవ్యం ఏమిటన్న ఆవేదనను సూచిస్తుంది. మరి ప్రతి శ్లోకంలో శంకరులు 'తతః కిం?' అని నాలుగు సార్లు ఎందుకు ప్రస్తావించారు? అన్నింటినీ భగవద్దత్తంగా భావించవలసిన సాధకుడికి తతః కిం? అన్న ప్రశ్న వస్తే 'అది అసంతృప్త భావనకు సంకేతం కాదా?' అన్న సందేహం వస్తుంది. బ్రహ్మజ్ఞాని సదా సంతృప్తుడు. కానీ, భగవంతుడి నుండి ఎడబాటును మాత్రం తీరని లోటుగా భావిస్తాడు. శ్రీరామకృష్ణ పరమహంస ప్రతిరోజూ ఉదయం నిద్రలేచి, 'అమ్మా! కాళీమాతా! నాకు ఇంకా మరియొక రోజు నీతో ఎడబాటు తప్పలేదా?' అని రోదించేవారు. అలాగే సాధకుడు కూడా తనకి ఎన్ని వున్నా, వాటిని భగంతుని చేరుకోవడానికి పరికరాలుగా మాత్రమే భావిస్తాడు. అలా సహాయపడని పక్షంలో వాటిని నిరుపయోగమైనవిగా భావిస్తాడు. అంతేకాక, సాధనలో తను ఎంత అభివృద్ధిని సాధించినా, తన సాధనా మార్గంలో తదుపరి గమ్యాన్ని నిర్ణయించుకుని, ఆ పరిణతి కోసం తపన చెందుతుంటాడు. తతః కిం అన్న శబ్దం తన ప్రణాళికలో ఆ తదుపరి లక్ష్యాన్ని సాధించాలనే ఆర్తిని, ఆవేదనను సూచిస్తోంది. అయితే పురుషార్థములైన ధర్మార్థకామమోక్ష సాధనలో ప్రతి సోపానములో తతః కిం అని ప్రశ్నించుకుంటూ నిరంతర పురోగతిని సాధకుడు ఆకాంక్షించాలని శ్రీ శంకరులు బహుశః నాలుగుమార్లు ప్రతి శ్లోకంలో అలా వుపయోగించారేమో!

- సశేషం

# పట్టుదల - భగవంతుని సహకారం

- గాలి జగదీశ్

ఒక పక్షి సముద్రానికి దగ్గరలో గ్రుడ్లు పెట్టింది. సముద్రం యొక్క పెద్దపెద్ద అలలు రావడం వలన ఆ గ్రుడ్లు సముద్రంలో పడిపోయాయి. దానికి ఆ పక్షి ఎంతో బాధపడి, ఆ సముద్రుడిని తన గ్రుడ్లు తిరిగి ఇవ్వమని ప్రాధేయపడింది. కాని సముద్రం దాని మాటలు పట్టించు కోలేదు.

ఆ పక్షి పట్టుదలతో సముద్రాన్ని ఇంకింపజేసి తన గ్రుడ్లు తెచ్చుకోవాలని నిశ్చయించి, తన ముక్కుతో సముద్రపు నీరును పట్టి ఒడ్డుమీద వున్న ఇసుకలో పోయసాగింది. ఇలా దీని ప్రయత్నం చూసి అందరూ నవ్వుకున్నారు. సాధ్యం కాని పని కదా అని అందరూ అనుకున్నారు. ఆనోటా ఈనోటా ఈ విషయం ప్రాకి, చివరికి విష్ణువాహనమైన గరుత్మంతుడికి చేరింది. గురుడపక్షి తన జాతిలో ఈ చిన్నపక్షి చేసే ప్రయత్నానికి, పట్టుదలకు జాలిపడి, తానే స్వయంగా ఆ చిన్న పక్షికి సహాయం చేయాలని ముందుకు వచ్చింది. వైకుంఠం నుండి దిగివచ్చిన గురుత్మంతుడు ఆ సముద్రుడిని కోపంగా ఆ పక్షిగ్రుడ్లను తిరిగితెచ్చి ఇమ్మనమని ఆదేశించాడు. సముద్రుడు భయపడి ఆ పక్షి గ్రుడ్లను వెనక్కి తెచ్చి ఇచ్చేశాడు. ఆ చిన్నపక్షి ఎంతో సంతోషించి గరుత్మంతుడికి ధన్యవాదాలు తెలిపింది కృతజ్ఞతాపూర్వకంగా.

***ధ్యానము మనకి కష్టతరంగా వున్నా, భగవంతునిపై మనస్సు నిలిపి, పట్టుదలతో ధ్యానిస్తే, భగవంతుని యొక్క సహాయ సహకారములు తగిన సమయంలో మనకి అందుతాయి.***

***హృదయం పవిత్రంగా, నిర్మలంగా వుంచుకోవాలి.***
***అప్పుడే భగవానుడు నీ హృదయ మందిరంలో శేషశయనుడై నిదురించేది.***

- శ్రీ బాబూజీ మహరాజ్

# గురువు

- పెనుమాక నాగేశ్వరరావు

గురువను మూడక్షరములు
గురితప్పని మంత్రాక్షరములు
మహిమాన్విత మధురాక్షరములు
సుమధుర సువర్ణాక్షరములు

గురువను మూడక్షరములు
గురుతెరిగించెడు శిలాక్షరములు
భక్తినందించు బీజాక్షరములు
శక్తినొసగు దివ్యాక్షరములు

గురువను మూడక్షరములు
నిశ్చయముగ వేదాక్షరములు
అక్షయమగు గురు గీతాక్షరములు
సుస్థిరమగు అభయాక్షరములు

గురువను మూడక్షరములు
చెరుపును దుర్లక్షణములు
స్మరియింతును సదా ఆ మూడక్షరములు

***నీకూ, నీ ఫోటోకూ తేడా వుంటుందా? ఉండదు.***
***అలాగే భగవంతునికి, భక్తునికి ఏ మాత్రం భేదం వుండదు.***

***సూర్యుని కాంతి అందరిపైనా సమంగా ప్రసరిస్తున్నట్లు,***
***భగవానుని కృపావర్షంలో కూడా ఏ మాత్రం భేదం లేదు.***

- శ్రీ కాశీబాబు

# శ్రీ కాళీగార్డెన్స్ ఆశ్రమంలో కార్యక్రమాలు

**నవంబర్ 2019**

8 శుక్ర - చిలుక ఏకాదశి - శ్రీసద్గురు పాదపూజ. ఏకాహం సంకీర్తన. సామూహిక శ్రీసత్యనారాయణ వ్రతాలు. భక్తసమారాధన.

9 శని - క్షీరాబ్ధి ద్వాదశి - శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

12 మంగళ - కార్తీక పౌర్ణమి - (గురుపౌర్ణమి) - సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన. జ్వాలాతోరణం, నగరోత్సవం.

15 శుక్ర నుండి 23 శని వరకు శ్రీ సద్గురుదేవుల 31వ ఆరాధనా మహోత్సవాలు.

21 గురు - శ్రీగురుదశమి.

22 శుక్ర - శ్రీసద్గురుదేవుల మహాభిషేకము. శ్రీ సద్గురు మండల దీక్షలో పాల్గొన్నవారికి హోమం.

23 శని - హోమం పూర్ణాహుతి, దీక్షా విరమణ.

25 సోమ - మాసశివరాత్రి

26 మంగళ - అమావాస్య.

**డిసెంబర్ 2019**

2 సోమ - శ్రీసుబ్రహ్మణ్య షష్ఠి.

3 మంగళ - శ్రీగురుదేవులు స్వస్వరూపలయం పొందిన తేదీ - శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

7 శని - గీతాజయంతి.

11బుధ - మార్గశిర పౌర్ణమి, దత్తజయంతి - శ్రీ సద్గురుపాదపూజ.

16 సోమ - శ్రీధనుర్మాస వ్రత ప్రారంభం.

21 శని - శ్రీ గురుదశమి - సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ.

24 మంగళ - మాసశివరాత్రి

25 బుధ - క్రిస్టమస్ - శ్రీ సద్గురుపాదపూజ.

26 గురు - అమావాస్య. సూర్యగ్రహణం (ఉ॥ 8-12ని॥ నుండి 11-22ని॥ వరకు)

# నిజమైన వైష్ణవుడు

- మధుప

మనం ఇన్నాళ్ళూ 'మా దేవుడిని నమ్మకపోతే నరకానికి పోతావ్' అనేవాళ్ళను చూశాము. ఇప్పుడు క్రొత్తగా 'మా దేవుడికి జై కొట్టకపోతే, మీకు ఇక్కడే నరకం చూపిస్తాం' అనేవాళ్ళు కూడా తయారు అవుతున్నారు. 'ప్రక్క దేశాన్ని తిట్టకపోతే నీకు దేశ భక్తి లేదు, ప్రక్క మతాన్ని తిట్టకపోతే నీకు దైవభక్తి లేదు' అనే విపరీతవాదం పెరిగి పోతున్న ఈ రోజుల్లో అసలైన భక్తుడెవరో తెలుపుతూ పరమ భక్తుడయిన శ్రీ నర్సీ మెహతా వారు వ్రాసిన 'వైష్ణవ జన తో తేనే కహియె' అనే గేయం అర్థం తెలుసుకుని, ఆచరణలో పెట్టుకోవడం ఎంతైనా ఆవశ్యకం. శ్రీ నర్సీ మెహతా వారిని గురుదేవులు శ్రీ బాబూజీ మహరాజ్ 'నరసింహ మేధ' అని పిలిచేవారు. అది వారికి చక్కగా సరిపోయే పేరు. అపారమైన కారుణ్యానికి నిలువెత్తు నిదర్శనం శ్రీ నారసింహ మూర్తి! ఇప్పుడు పరమ శత్రువైనా, ఒకప్పటి తన ద్వారపాలకుడయిన హిరణ్యకశిపుని తిరిగి తన దగ్గరకు చేర్చుకోవాలనే కరుణ, తన పుత్రుడయిన బ్రహ్మదేవుడు ఇచ్చిన వరాన్ని నిలబెట్టాలనే కరుణ, తన పరమ భక్తుడయిన ప్రహ్లాదుని మాట నిలబెట్టాలనే కరుణ ఇలా పూర్తి కరుణతో నిలువెల్ల నిండిన స్వామి, లోకాలన్నిటినీ నిరంతరం నడిపిస్తూ వుండే స్వామి ఏ కదలికా లేకుండా, నిశ్చలంగా హిరణ్యకశిపుని మందిరమంతా నిండి నిలిచి వున్నాడు. అందుకే అన్నమయ్య 'చలన విధి నిపుణ నిశ్చల నారసింహ' అంటాడు.

అటువంటి కరుణే నిండిన నర్సీమెహతా నిజమైన భక్తుని లక్షణాలు తెలుపుతూ వ్రాసిన ఆ గుజరాతీ గేయం అర్థం ఏమిటో చూద్దాం. ఇతరుల బాధను, కష్టాన్ని తన బాధగా, కష్టంగా అనుభూతి చెందగలిగినవాడే నిజమైన వైష్ణవుడు. కేవలం వారి బాధలను తనవిగా అనుభూతి చెందటమేకాక, ఆ బాధా నివారణకు తనవంతు సహాయం చేసికూడా ఎన్నడూ 'నేను చేశాను' అనే అహంకారాన్ని అతడు మనసులో రానివ్వడు. అతడు సమస్త జగత్తును విష్ణు స్వరూపంగానే భావించి గౌరవిస్తాడు. ఎన్నడూ ఎవరినీ కించపరచడు. దుర్భాషలాడడు. మనసు, వాక్కు, కర్మ సదా పరిశుద్ధంగా వుంచుకుంటాడు. అటువంటి భక్తుని కన్న తల్లి ధన్యురాలు! ఒక్కతల్లిఏమిటి అటువంటి భక్తుని వంశంలో అటు

ఏడు తరాలు, ఇటు ఏడు తరాలు కూడా తరిస్తాయి.

అతడు అందరిని సమదృష్టితో చూస్తాడు. దేనినీ ఆశించడు. అన్య స్త్రీలందరిని తన తల్లుల వలె భావిస్తాడు. వాని నాలుక ఎన్నడూ అసత్యం పలుకదు. చేతులెన్నడూ పరుల విత్తాన్ని తాకవు. వారికి ప్రపంచంలోని ఏ వస్తువుతోనూ సంగం వుండదు. సదా నిస్సంగులై వుంటారు. వారికి వున్న అనురక్తి కేవలం రామనామం మీదనే. సర్వ పుణ్య క్షేత్రాలు, పుణ్య తీర్థాలు ఆ సత్పురుషునిలోనే సదా విరాజిల్లుతూ వుంటాయి. లోభం, కపటం అంటే ఏమిటో వారికి తెలియదు. కామక్రోధాలు వారి దరికి కూడా చేరలేవు. నర్సీ అంటున్నారు ...... 'తమ వంశాన్నంతటినీ తరింపజేయగల అట్టి మహాత్ముని దర్శిస్తే నా జన్మ ధన్యమైనదిగా భావిస్తాను' అని. శ్రీగురుదేవులు కూడా ఇలాగే 'అట్టి మహాత్ముడు కనిపిస్తే వారి పాదధూళి నా శిరస్సున ధరిస్తాను' అనేవారు.

భక్తుని గురించి భక్తుడే వివరించిన ఈ పై లక్షణాలు అన్నీ భక్తుని గురించి భగవంతుడు వివరించిన భక్తియోగంలోని లక్షణాలతో సరిగ్గా సరిపోలుతున్నాయి. అవేమిటో ఒకసారి చూద్దాం. 'అద్వేష్టా సర్వభూతానాం'తో మొదలుపెట్టి పరమాత్మ తన భక్తునికి వుండవలసిన లక్షణాలు ఏమిటో, ఎటువంటివాడు తనకు ప్రియుడో వివరిస్తున్నాడు. మొట్టమొదటి లక్షణం సృష్టిలో దేనినీ, ఎవరినీ ద్వేషించకుండా వుండటం. అలాగే అందరి పట్ల మిత్ర భావం, కరుణ కలిగి వుండటం. అహంకార మమకారాలు లేకపోవడం. సుఖదుఃఖాలను సమదృష్టితో స్వీకరిస్తూ ఓర్పు కలిగి వుండటం. ఎల్లప్పుడూ లభించినదానితో తృప్తిగా వుండటం, యోగియై వుండటం. ఆత్మనిగ్రహం, దృఢ నిశ్చయం కలిగి వుండటం. తన మనో బుద్ధులను భగవంతునికే అర్పించి వుండటం. లోకానికి తాను భయపడకుండా, లోకాన్ని తాను భయపెట్టకుండా వుండటం. సంతోషం, విషాదం, ఉద్వేగం, భయం మొదలైన మానసిక లక్షణాలకు అతీతంగా వుండగలగటం. దేనినీ ఆశించకుండా, శుచియై, చేసే ప్రతిపనిలో సమర్థుడై వుండటం. ఎటువంటి చింతలు లేకుండా ఉదాసీనంగా వుండటం.

*మిగతా భాగం 40వ పేజీలో చూడండి .....................*

(గత సంచిక తరువాయి)

# కైవల్యోపనిషత్

- రేఖ

గురువు దృష్టిలో పడినవాళ్లం ఎక్కడకి పోలేము, పోము. మనం ఆ స్థితిని పొందే ప్రయత్నంలోనే వున్నాము. ఆ అనుభూతిని ఎప్పుడో కాదు, ఇప్పుడే పొందుదాము అనే ఉత్సాహంతో, జిజ్ఞాసతో సాధన కొనసాగించాలి' అని శ్రీ మాతాజీ అన్నారు.

అందువల్ల ఈ విధంగా అంతా ఆ పరమాత్మ స్వరూపమే, అది నిత్యము, సత్యము, సనాతనము అనే జ్ఞాన బుద్ధితో గ్రహించడమే కాకుండా, ఆంతరికంగా స్పష్టంగా అనుభూతిలో దానిని తెలుసుకోవడం, సజీవమైన అనుభవ జ్ఞానం పొంది వుండాలి.

ఇలా ఆ పరమేశ్వర తత్త్వాన్ని తెలుసుకున్న సాధకుడు మృత్యువు నుండి తరిస్తాడు. ఇది అమృతత్వ స్థితి. మార్పులేని స్థిరమైన స్థితి.

విముక్తికి మరొక మార్గం లేదు. ఇదొక్కటే మార్గం. దేహమనో బుద్ధులతోటి తాదాత్మ్యతని వదిలించుకొని ధ్యానంలో ఉన్నత స్థితిని అందుకోవడం ఒక్కటే తత్త్వానుభూతిని పొందటానికి మార్గం అని ఉపనిషత్తుల ద్వారా గురువులు మనలను హెచ్చరిస్తున్నారు అన్నారు శ్రీమాతాజీ.

కైవల్యోపనిషత్‌లోని 8, 9 మంత్రాల పైన వ్యాఖ్యానిస్తూ, జగత్తు మనం వున్నా, ఏకమైన ఒకే ఒక శక్తి అన్నిటికి శక్తినిచ్చి నడిపించేది పరమాత్మ శక్తి అని, భాగవతంలో ఒక పద్యం చదివారు.

'ఎవ్వనిచే జనించు జగమెవ్వని లోపల నుండు లీనమై, ఎవ్వని యందు డిందు పరమేశ్వరుడెవ్వడు, మూలకారణంబెవ్వడనాది మధ్యలయుడెవ్వడు వాని నాత్మ భవునీశ్వరునే శరణంబు వేడెదన్।

ఎవరిచే జనిస్తోంది ఈ జగత్తు, ఎవరిచే ప్రకాశిస్తోంది, ఎవరిలో లయిస్తోంది ఆశక్తి ఎవరు అని చెప్పి, వానినే శరణు వేడెదన్ అని అనేసరికి మన భావన ఎక్కడ నిలిచిపోవాలి? ఎవరు అని వెతుకుతున్నామా? లేదు. ఎవరు ఏ ప్రభువును ఆశ్రయించి వున్నామో, వెంటనే ఆ గురుపరమాత్మ యొక్క సగుణ రూపం యందు నిలిచిపోవాలి. మన భావన సాకారంగా చూస్తే ఏ రూపము మనకు గోచరమవుతోందో, ఆ ప్రభువు అంతటా నిండి వున్నాడనే అనుభూతికి

వచ్చి, ఆ గురుపరమాత్మ యొక్క సర్వశక్తిమత్త్వాన్ని అనుభవ పూర్వకంగా తెలుసుకోగలుగుతాము. ప్రపంచం బయట ఆకర్షణలకి లొంగిపోయి, మానవుడు ఆ అనుభూతిని పొందలేకపోతున్నాడు. కానీ ప్రపంచంలో కూడా వున్నది ఆ పరమాత్మ అని కొంత విచారణ చేస్తే తెలుస్తుంది. భగవంతుని ఏ అవతారంలో భగవానుని ఉపాసన చేసినా అన్ని అవతారలలో వున్నది ఒకే ఒక పరమాత్మ శక్తి అని తెలుస్తుంది. రాముడిగా అవతారందాల్చి వచ్చి, ఒకరికి పుత్రుడిగా, ఇంకొకరికి అన్నగా, సీతమ్మకు భర్తగా, తన సంతానానికి తండ్రిగా, రాజుగా ఇలా ఎన్నో రకాలుగా తన ధర్మాన్ని నెరవేర్చాడు.

అలాగే ఒక వ్యక్తి ఇన్ని రకాలుగా వ్యవహారాలు చేస్తూ తన స్వధర్మాన్ని పాటిస్తాడు. ఆ యా సమయాలలో, పరిస్థితులలో తన బాధ్యత ధర్మం మారుతోంది. అయినా వ్యక్తిగా చూస్తే ఒక్కడే ఇన్ని రూపాలుగా తన ధర్మాన్ని తాను ఆచరిస్తున్నాడు. దీని ద్వారా గొప్ప సత్యం వెల్లడవుతోంది. అనేకత్వంలో వున్న ఏకత్వాన్ని, ఖండత్వంలో వున్న అఖండత్వాన్ని మనం గుర్తించడం కోసం మహాత్ములు ఈ విధంగా ప్రపంచంలో వున్న నగ్న సత్యాన్ని వెల్లడి చేశారు. నీ అసలు ఎడ్రస్సు ఈ దేహం కాదని, నీవు బ్రహ్మవని, మార్పు చెందేవాడివి కాదు అని వేదాలు, ఉపనిషత్తులు, భగవద్గీత ద్వారా గుర్తించేటట్లు చేయడానికి మహాత్ములు అనాదిగా తమ బోధల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారు."

ఈ విధంగా శ్రీమాతాజీ బోధ చేసి, సత్సంగం యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంలో ఒక చిన్నప్పటి ఉదంతం చెప్పారు.

-సశేషం

*ఆకాశంలో పగటి పూట నక్షత్రాలు కనబడనంత మాత్రాన అవి లేవంటే ఎవరైనా నమ్మగలరా? అలాగే భగవంతుడు నీకు కనిపించనంత మాత్రాన లేడనటం హాస్యాస్పదమే!*

- శ్రీ కాళీబాబు

# సమర్థ సద్గురు నాథుని దివ్య చరిత్ర

## బొంబాయి శాస్త్రిగారితో శ్రీబాబు

- కీ.శే. విజయేశ్వరానంద ప్రసాద్

(గత సంచిక తరువాయి)

శ్రీ బాబు " ఇంతకీ నేను ఆ సమయంలో మీ దగ్గరనే ఉన్నానంటారు. అప్పుడు చూసింది నన్నే అని మీరు వీళ్ళందరితో గట్టిగా చెప్పగలరా"? అన్నారు . శాస్త్రిగారు "ముమ్మాటికి మిమ్మల్నే చూశాను బాబూ" ! అన్నారు. శ్రీ బాబు "పోనీ లెండి. సంతోషం. ఎక్కడ మాట తప్పిపోయానో అని అప్పటి నుంచి నా గుండె టకా టకా కొట్టుకుంటూనే ఉంది" అన్నారు.



ఇంచుమించు 60 సంవత్సరాల కాలం బొంబాయి మహానగరంలో నివసించి ఆ సుఖాలకు అలవాటు పడినా, ఆశ్రమ జీవితంలో ప్రవేశించిన తరువాత ఆచరణశీలురైన ఆశ్రమవాసులుగా శాస్త్రిగారు, వారి ధర్మపత్నీ ఆశ్రమంతో విడదీయరాని అనుబంధాన్ని ఏర్పర్చు కోవటమే గాక , ఆదర్శ జీవితములను గడిపారు. శ్రీ బాబు పరమానుగ్రహాన్ని వాళ్ళు పరిపూర్ణంగా పొందారు. 1980 వ సంవత్సరంలో క్షీరాబ్దిద్వాదశి మహాపర్వదినం నాడు శ్రీ బాబు స్మరణ చేసుకుంటూనే శాస్త్రిగారు అనాయాసంగా శ్రీ గురుచరణ సాయుజ్యాన్ని పొందారు.

శాస్త్రిగారి అవసాన సమయానికి వారి కుమారులు నారాయణ, దీక్షితులు యిద్దరూ ఆశ్రమానికి వచ్చారు. తండ్రిగారి అంత్యక్రియలు, పూజా కార్యక్రమాలు పూర్తి అవగానే వారు తిరిగి బొంబాయి వెళ్ళవలసి ఉన్నది. యిద్దరూ పెద్ద కంపెనీలలో బాధ్యత గల ఉన్నతోద్యోగాలలో ఉన్న వాళ్ళు. ఒకరోజు సెలవు పొడిగించే అవకాశం కూడా లేదు. కాని శ్రీ బాబు వారికి గురు కర కమల గర్భ జనితులుగా దీక్షననుగ్రహించి, 8 నెలలు ఆశ్రమంలో తమ సన్నిధిలో ఉంచుకుని పరమానందాన్ని ప్రసాదించి బొంబాయి పంపారు. వాళ్ళు కూడా అంత వరకు తమ ఉద్యోగాలేమైపోతాయో అన్న చింత కూడా లేక, శ్రీ బాబు సన్నిధిలో

కాలగమనమే మరచారు.

కాని చిత్రాతి చిత్రంగా, వాళ్ళు తిరిగి వెళ్ళి విధులకు హాజరైనప్పుడు, వారి ఎనిమిది నెలల గైరు హాజరు మాటనే ఆఫీసులో ఎవరూ గుర్తించనట్లు , ముందు రోజు వరకు వారు విధులలో హాజరైనట్లే అన్ని పనులు యధావిధిగా జరిగిపోయాయి. అంత కాలం గైరుహాజరు, వారి ఆఫీసు రికార్డులలో ఎక్కనూ లేదు, దానికిగాను శిక్షగాని, జీత నష్టంగాని అధికారుల ఆలోచనకే రాలేదు. అఘటన ఘటనా సమర్థులైన సద్గురు దేవుల నిస్సీమ కరుణా కటాక్ష వైభవానికి యింతకంటె నిదర్శనం ఏం కావాలి?

అన్నపూర్ణమ్మగారు మొదటి నుండి మౌనిగాను, యోగిని వలెను జీవించారు. ఎవరిళ్ళకూ వెళ్ళటం గాని, లోకాభిరామాయణం మాట్లాడటం గాని, ఇతరుల విషయాలలో ఆసక్తి కనబరచటం గాని , తమ కుటుంబ విషయాలలో ఎటువంటి చింతలు పెట్టుకోవటం గాని లేక, సర్వమూ శ్రీ బాబు చరణ కమలములకే సమర్పించి తృప్తులై, శాంతులై, అనన్య సద్గురు చింతనులై తమ శేషజీవితమును సార్థకం చేసుకుని 2005 జనవరిలో శ్రీ సద్గురు చరణ సాయుజ్యమును పొందారు.

---

*నిజమైన వైష్ణవుడు ............*

తన స్వలాభం కోసం ఏ పనీ చేయనివాడు, అతిగా సంతోషం గాని, బాధగాని, కోరికగాని, ద్వేషంగాని లేనివాడు, శుభాశుభములను శత్రుమిత్రులను, మానావమానములను, శీతోష్ణములను, సుఖదుఃఖములను సమదృష్టితో చూస్తూ దేనితోనూ సంగం ఏర్పరచుకోనివాడును, నిందాస్తుతులను సమంగా స్వీకరిస్తూ ఏ కొంచెం దొరికినా దానితోనే సంతుష్టుడై, దేహం ఎక్కడ సంచరిస్తున్నా, మనసు మాత్రం సదా పరమాత్మ యందే నిలిపి వుంచేవాడే నిజమైన భక్తుడని, అట్టివాడే తనకు ప్రియుడని పరమాత్మ మనకు గీతలో బోధించాడు. అటువంటి లక్షణాలు అలవరచుకోవడం మానేసి, తుచ్ఛమైన ప్రాపంచిక విభేదాలను సహించలేక వాటికోసం కొట్టుకు చావడం ఏమి వివేకం?

-రమణ ప్రసాద్

# విష్ణు  కథలు

## శ్రీ శంకర భగవత్పాదులు

"ఎవరునీవు?" అని అడిగాడు.

"నేతి నేతి అని తొలగించుకుంటూ పోతే ఏది మిగులుతుందో అదే ఆత్మ, అదే నేను" అని పది శ్లోకాలలో చెప్పాడు (వాటిని దశశ్లోకీ అంటారు). గోవిందాచార్యుడు శంకరునికి సన్యాసం ఇచ్చాడు. బ్రహ్మసూత్రాలకు భాష్యం వ్రాయమని శంకరుడిని ఆదేశించాడు.



శంకరుడు నర్మదాతీరం నుండి బయలుదేరి కాశీ చేరుకున్నాడు. అతని ప్రతిభా విశేషాలకు అనేకమంది ఆయనకు శిష్యులయ్యారు. వారిలో సనందుడు అనే శిష్యుడు ఉన్నాడు. అతడు గంగకు ఆవల వడ్డున వుండగా "సనందనా! ఇలారా!" అని పిలిచాడు శంకరుడు. సనందుడు మారు ఆలోచన లేకుండా గంగపై నడిచి వచ్చాడు. అతను అడుగు తీసి అడుగు వేసినప్పుడల్లా అతని పాదాల క్రింద పద్మాలు మొలచి అతడు మునిగిపోకుండా కాపాడాయి. ఆనాటి నుంచి అతనికి "పద్మపాదుడ"నే పేరు వచ్చింది.

మరొక శిష్యుడు పదమూడేళ్ళ మూగబాలుడు. అతడి తండ్రి శంకరుని పాదాలపై పడేసి "వీడిని మీరే కాపాడాలి" అని ప్రార్థించాడు. శంకరుడు అతడిని "నీవెవరు?" అని అడిగాడు. అతని మూగతనం మటుమాయమై తాను ఆత్మను అని "సనిత్యోపలబ్ధిస్వరూపో Z హమాత్మా" అని సమాధానం ఇచ్చాడు. చేతిలో ఉసిరిక పండు ఉంచినంత స్పష్టంగా అతడు ఆత్మ స్వరూపాన్ని వివరించాడు కనుక హస్తామలకుడు అని పేరు వచ్చింది.

ఇంకో శిష్యుని పేరు కాలనాధుడు. అతడు తోటక ఛందస్సులో శ్లోకాలు

చెప్పాడు. అతడికి సన్యాసదీక్షను ఇచ్చి తోటకాచార్యుడని పేరు పెట్టారు.

ఒకనాడు శంకరాచార్యులవారు గంగా స్నానానికి బయలుదేరారు. అప్పుడు ఒక చండాలుడు ఉద్దేశ్యపూర్వకంగా శంకరులవారి ప్రక్కనే నిలబడ్డాడు. ఆచార్యుల వారి శిష్యులు అతనిని దూరంగా తొలగమన్నారు. కాని అతడు తొలగక ఇలా ప్రశ్నించాడు

అన్నమమాదన్నమయం
అథవా చైతన్యమేవ చైతన్యతా
ద్విజవర! దూరీకర్తుం వాంఛసి
కిం బ్రూహి గచ్ఛగచ్ఛేతిః ॥

"బ్రాహ్మణోత్తమా! దేనిని తొలగమన్నారు?"

విప్రోZ యం శ్వపచో Z య మిత్యాపి
మహాన్కోన్ యంవిభేదీ భ్రమః

'మీరు శిష్యులకు వేదాంతం భోధిస్తున్నారు కదా – వాడు వేరు. వీడు వేరు" అని చెబుతూ ఉన్నదా వేదాంతం?"

భగవద్గీతలో భగవానుడు,

విద్యావినయ సంపన్నే బ్రాహ్మణే గవిహస్తిని।
శునిచైవ శ్వపాకేచ పండితా స్సమదర్శినః ॥

అని కదా చెప్పారు. " మీకు ఈ భేద భ్రాంతి ఎలా వచ్చింది? మీరు అహం బ్రహ్మోస్మి, శివోహం అని పలుకుతూ ఉంటారు కదా! వాని అర్థం ఏమిటి?" అని ఆ చండాలుడు ప్రశ్నించాడు.

-సశేషం

Printed, and Published by C.V. Ramana Babu, on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, and published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh. Editor - PALURI SIVA RAMA KALI PRASAD